కరీంనగర్ సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
సోమవారం 22 జనవరి 2024 | 9 పేజీలు



# రాజన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు

సూర్య వేములవాడ



(వివరాలు 2లో)

# త్రాగునీరు అందక అవస్థలు పడుతున్న ప్రజలు

## - పట్టించుకోని అధికారులు

సూర్య జగిత్యాల అర్బన్



జగిత్యాల మండలం పరిధిలో ఉన్న పొలాస గ్రామ ప్రజలకు మిషన్ భగీరథ నీరు అందక నానా ఇక్కట్లు పడుతున్నారు. దాదాపు రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించబడిన మిషన్ భగీరథ నీటి పై ఆధారపడిన ప్రజలు పలుమార్లు నీటి సరఫరాకు అంతరాయం కలుగగా ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్‌కు ఫిర్యాదు చేసే ముందు పలుమార్లు సంబంధిత మిషన్ భగీరథ అధికారులకు నీరు రావడంలేదని తెలియ చేసినప్పటికిని నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం పట్ల అసహనం చెందిన ప్రజలు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో స్పందించిన అధికారులు, యధావిధిగా గ్రామ ప్రజలకు నీరు అందేలాగా మరమత్తులు చేసి అందించడం జరిగింది. ఇలా చిన్న చిన్న సాంకేతిక, యాంత్రిక లోపాల వల్ల నీటి సరఫరా ఆగిపోవడంతో పట్టించుకోని సిబ్బంది కేవలం ప్రజావాణిని ఆశ్రయిస్తేనే (మిగతా 2లో)



# ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వ హామీల అమలు కోసం కొట్లాడాలి

## - మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్

- మాజీ ఎంపీ వినోద్ కుమార్
- ఆరు గ్యారెంటీల అమలు కోసం ప్రభుత్వం జీవోలు వెంటనే విడుదల చేయాలి
- కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం
- బీఆర్ఎస్ పార్టీ కార్యచరణ పై కార్యకర్తలకు దిశా నిర్దేశం



సూర్య కరీంనగర్ ప్రతినిధి



ప్రజల పక్షాన నిలబడి...ప్రభుత్వ హామీల అమలు కోసం కొట్లడాలని మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ బీఆర్ఎస్ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. కరీంనగర్ ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో ఆదివారం రోజు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం జరిగింది. నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్లా హరిశంకర్ ఆధ్వర్యంలో కొనసాగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి... ఎమ్మెల్యే గంగుల కమలాకర్... మాజీ ఎంపి బోయినిపల్లి వినోద్ కుమార్, నగర మేయర్ సునీల్ రావు,బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తలు, నాయకులకు పార్టీ చేపట్టే కార్యక్రమాలు, వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో తీస్కోవాల్సిన చర్యలు, ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేరవేర్చే అంశాల పై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. కార్యకరలు, (మిగతా 2లో)

# ప్రభుత్వ పాఠశాలల్లో మోగిన ఎన్నికల గంట

- జిల్లాలో 636 ఎస్ఎంసి కమిటీలు
- ఐదు సంవత్సరాల తర్వాత ఎన్నికలు

సూర్య కాల్వ శ్రీరాంపూర్

ఐదు సంవత్సరాల తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నికల గంట మోగింది. 2018 సంవత్సరం తర్వాత స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ (ఎస్ఎంసి )ఎన్నికలను నిర్వహించలేదు. అప్పటినుండి పాత కమిటీలనే కొనసాగిస్తూ వస్తున్నారు. జిల్లాలో సుమారు 636 ఎస్ఎంసి కమిటీలను ఎన్నుకోవలసి ఉంది. తల్లిదండ్రులు, విద్యార్థులు, అధికారుల విన్నపం మేరకు ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా రాజకీయంగా తమ అనుచరులను గెలిపించుకునేందుకు అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీల నాయకులు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. (మిగతా 2లో)





# ప్రజల ఆకాంక్షలకు దూరంగా కాంగ్రెస్ పార్టీ పాలన

- ఓట్ల కోసమే బిజెపి రామ జపం
- సమస్యల పరిష్కారంపై బిజెపి, కాంగ్రెస్‌లకు చిత్తశుద్ధి లేదు
- బిఎస్పీ అధినేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

సూర్య, హుజురాబాద్



ఎన్నికల ముందు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అనేక వాగ్దానాల కు నేటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పరిపాలన ప్రజల ఆకాంక్షకు దూరంగా ఉందని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం రాకముందు ఆరు గ్యారంటీల పథకాలు ప్రవేశ పెట్టి ఒక్క గ్యారంటీనే ఇప్పుడు అమలు చేసిందని అన్నారు. ఇంకా విద్యార్థిలకు చేయూత రాలేదు, రైతులకు ఎలాంటి సహకారం అందలేదని, కేవలం అవి వాగ్దానాలుగానే ఉన్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కేవలం గత ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఉంది తప్ప తన ఐదేళ్ల పరిపాలనలో తన ఇచ్చిన వాగ్దానాలను ఎలా నిలబెట్టుకుంటుందో (మిగతా 2లో)

# ప్రజల ఆకాంక్షలకు దూరంగా కాంగ్రెస్ పార్టీ పాలన

*(మొదటి పేజీ తరువాయి)*

ప్రజలకు తెలియ చెప్పడం లేదని అన్నారు. ఈ రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేస్తుందో కాంగ్రెస్ పార్టీ తనకున్న రూట్ మ్యాప్ ఏంటి అనేది చెప్పడం లేదు. దీంతో కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి లేదని తెలుస్తుందని అన్నారు. కేవలం గత ప్రభుత్వం అవినీతి చేసిందని చెప్తున్నా కాంగ్రెస్ శ్వేత పత్రాలు విడుదల చేస్తూ కాలం గడుపుతుంది, కానీ పథకాల అమలుకు ఎంత డబ్బు అవసరము అది ఎలా సమకూర్చుకుంటాము అనే విషయాలు ప్రజలకు చెప్పడం గాని దానిపట్ల కసరత్తు చేయడం లేదని అన్నారు. వాగ్దానాల అమలుకు కేవలం ప్రజా పాలన కార్యక్రమం పెట్టి దరఖాస్తులు తీసుకుంది తప్ప వాటిని అమలు చేయడానికి గత ప్రభుత్వం వద్ద ఉన్న వివరాలు సరిపోతాయి కానీ వాటిని తీసుకోవడం లేదని అన్నారు. గత ప్రభుత్వం చేపట్టిన డాటాబేస్ ద్వారా అన్ని పథకాలు చేయచ్చు కానీ తన మార్కు కోసం పాత సీసా లో కొత్త సారా అన్నటుగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. కేసీఆర్ ఉస్మానియా యూనివర్సిటీ భూముల మీద పడితే కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ విశ్వ విద్యాలయాల భూములు హైకోర్టు కు ఇస్తా అంటున్నాడని అన్నారు. ఈ భూముల పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారులకు లాభం చేయడం తప్ప ప్రజల కోసం కాదని అన్నారు. హైకోర్టు విజయవాడ, నిజామాబాద్ రోడ్ లో కట్టచ్చుకదా వ్యవసాయ విశ్వ విద్యాలయాల భూముల్లో కడితే పక్క భూములు రియల్ ఎస్టేట్ కు అప్పగించాడానికి ప్రయత్నం చేస్తుందని, గత ప్రభుత్వం అవినీతి చేసిందని అధికారంలోకి రాకముందు చెప్పిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం విచారణ అంటూ చెపుతూ నానుస్తోంది తప్ప సిబిఐ కి ఎందుకు ఇవ్వడం లేదని అన్నారు.

**ఓట్ల కోసమే బిజెపి రామ జపం....**

గర్భగుడి నిర్మాణం పూర్తి కాకున్నా రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజల్లో సెంటిమెంట్ రగిలించి గెలుపు కోసం బిజెపి రామ జపం అందుకుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. ఇంతకాలం తాము చేసిన తప్పులు ప్రజలు మర్చిపోయే విధంగా బీజేపీ రామాలయం చుట్టే తిరుగుతుంది తప్ప ప్రజలకు ఏం చేస్తుందని ఆయన ప్రశ్నించారు. బిఆర్ఎస్ అవినీతిపై బీజేపి కూడా సిబిఐ విచారణ ఎందుకు చేపట్టడం లేదని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు బహుజన వాదానికి మద్దతుగా బిఎస్పీ ని బలపరచాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బీఎస్పీ హుజురాబాద్ నియోజకవర్గం పల్లె ప్రశాంత్, ఆకనపల్లి శిరీష, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన నిలబడి...ప్రభుత్వ హామీల అమలు కోసం కొట్లాడాలి

*(మొదటి పేజీ తరువాయి)*

పర్యటించనున్నట్లు తెలిపారు. కరీంనగర్ లో బీఆర్ఎస్ పార్టీ క్యాడర్ అంతా కలిసి 4 వ సారి ఎమ్మెల్యే గా నన్ను గెలిపించి రికార్డు నెలకొల్పారని అన్నారు. నా గెలుపుకోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి శిరసు వంచి నమస్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నా రక్తం ధారబోసైనా కార్యకర్తల రుణం తీర్చుకుంటానన్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు... బండి సంజయ్ సెంటిమెంట్ ను వ్యతిరేకించి ప్రజలు నన్ను ఆశీర్వదించారని అన్నారు. ప్రజల తీర్పును శిరసావహిస్తానని అన్నారు. జరిగిన శాసనసభ ఎన్నికలు మామూలు ఎన్నికలు కావని... అతిరథమహారధులతో జరిగిన ఎన్నికలన్నారు. నన్ను 4వ సారి గెలిపించిన నా కార్యకర్తల రుణం తీర్చుకుంటానని.... మీకు రిటర్న్ గిఫ్ట్ ఇస్తానన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తకు రాజకీయంగా ఆర్థికంగా... సామాజి కంగా అండగా నిలిచి మిమ్మల్ని కాపాడుకుం టానని హామీ ఇచ్చారు. మనకు ఇతర పార్టీలతో పనిలేదని...బిఆర్ఎస్ మన ఇంటి పార్టీ అన్నారు. గతాన్ని మరిచి భవిష్యత్ పై దృష్టి సారించి.. .పార్టీని బలోపేతం చేసుకుందామన్నారు. కాంగ్రెస్ హామీల అమలు పై పోరాడుదామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 9వ తేదీ లోపు రుణమాఫీ చేస్తామని చెప్పిన మాట ఏమైందిని.. పంట చివరి దశకు వచ్చినా ఇంకా సాగు నీరు ఇవ్వడం లేదన్నారు. రైతు బంధు కోసం రైతులు ఆశగా ఎదురు చూస్తున్నారని మనం రైతులు ప్రజల వైపుండి... హామీల అమలు కోసం కొట్లాడుదామని పిలుపు నిచ్చారు. మనకు కావాల్సింది ప్రజలకు రైతులకు మేలు జరగాలన్నారు. కరీంనగర్‌లో అభివృద్ధి ఆగొద్దు కార్యకర్తలు అధైర్యపడవద్దని... మళ్లీ మంచి రోజులు వస్తాయన్నారు. రాష్ట్రమంతటా కాంగ్రెసు గాలి వీచినా... కరీంనగర్‌లో ఆ ప్రభావం కనిపించలేదన్నారు. రాబోయే రోజుల్లో మరోసారి శక్తిగా ఎదుగుదామన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలే మనల్ని గెలిపిస్తారని ఆశాభవం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ కు స్మార్ట్ సిటీ తెచ్చిన ఘనత బోయినిపల్లి వినోద్ కుమార్ దన్నారు. వినోద్ కుమార్ తోనే కరీంనగర్ అభివృద్ధి సాధ్యమైందన్నారు. స్మార్ట్ సిటీ నేను తెచ్చాను అని బండి చెప్పుకోవడం హాస్యాస్పదం... స్మార్ట్ ప్రకటించినప్పుడు బండి సంజయ్ ఎంపి కాదన్నారు. వినోద్ కుమార్ ను మరోసారి ఎంపిగా గెలిపించుకుంటే ఆయన పై బరువు బాధ్యతలు మరింత పెరుగుతాయని. ..కరీంనగర్ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ రాదనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చాం, దేశంలోని 32 రాజకీయ పార్టీల దగ్గరకు తిరిగి, 28 పార్టీలను ఒప్పించి తెలంగాణ తెచ్చాం, రాజ్యాధికారం కోసం ఆనాడు టీఆర్ఎస్ పార్టీని పెట్టలేదని, నీళ్లు,నిధులు, నియామకాల కోసం టీఆర్ఎస్ పార్టీని పెట్టి 14 ఏళ్ళు పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్నీ సాధించడం జరిగిందని అన్నారు.ఆచరణకు సాధ్యం కాని హామీలు అబద్ధాల పునాదిపైన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైందని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చాలనే ఉద్దేశ్యం బీఆర్ఎస్ కు లేదని...ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల అమలు కోసం వెంటనే ప్రభుత్వం జీవోలు విడుదల చేయాలని, పార్లమెంట్ ఎన్నికల కోడ్ పేరుతో కాలయాపన చేయొద్దన్నారు.వంద రోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీల అమలు కోసం జీవో వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ కార్యకర్తలు అందరూ పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలని అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మోగిన ఎన్నికల గంట

*(మొదటి పేజీ తరువాయి)*

తమ అనుచరులను గెలిపించుకునేందుకు అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీల నాయకులు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు.

**జిల్లాలో 636 ఎస్ఎంసి కమిటీలు.**

రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 20న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయగా పోటీ చేసే తల్లిదండ్రుల జాబితాను సిద్ధం చేసుకుంటున్నారు. జిల్లాలోనీ పాఠశాలల్లో 636 ఎస్ఎంసి కమిటీలు ఏర్పాటు చేయనుండగా అందులో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలు 7, ఆదర్శ పాఠశాలలు 10, జిల్లా పరిషత్ పాఠశాలలు, 102, ప్రాథమిక పాఠశాలలు 373, ప్రాథమికోన్నత పాఠశాలలు 140 వరకు ఉన్నవి.కాగా అందులో కాల్వ శ్రీరాంపూర్ మండలంలో జిల్లా పరిషత్ పాఠశాలలు 11, ప్రాథమిక పాఠశాలలు 28, ప్రాథమిక ఉన్నత పాఠశాలలు 6, కస్తూర్బా, ఆదర్శ పాఠశాలలతో కలిపి మొత్తం 47 పాఠశాలల్లో ఎన్నికలు నిర్వహించవలసి ఉండగా అందులో భీమారపల్లి, రాయపేట, ఇప్పలపల్లి పాఠశాలలో విద్యార్థులు లేకపోవడంతో అక్కడ ఎన్నికలు నిర్వహించబోమని ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఆయా పాఠశాలల్లో యాజమాన్య కమిటీలకు ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు జారీ అయ్యాయి. పాఠశాలల్లో చదువుతున్న పిల్లల తల్లిదండ్రులకు మాత్రమే ఓటు హక్కు ఉంటుంది. అందులో భాగంగా ఎన్నికల నిర్వహణ కోసం పాఠశాలల్లో కోలాహలం నెలకొంది.

**ఎన్నికల నిర్వహణ ఇలా..**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లల తల్లిదండ్రులకు మాత్రమే ఓటు హక్కు ఉంటుంది. ఈనెల 20న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాగా పోటీ చేసే తల్లిదండ్రులు జాబితాను ప్రదర్శించారు. ఈనెల 22న జాబితాపై ప్రధానోపాధ్యాయులు అభ్యంతరాలు స్వీకరిస్తారు. ఈనెల 24న తుది జాబితాల ను ప్రకటిస్తారు.ఈ ఎన్నికల్లో ఒకటి నుండి 8వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులే సభ్యులుగా ఉంటారు. ఎన్నికలు నిర్వహించే సమావేశానికి తప్పనిసరి 50% తల్లిదండ్రులు హాజరు కావాలి. చేతులెత్తే పద్ధతి లేక వాయిస్ ద్వారా ఎన్నికలు నిర్వహించబడతాయి. ఈనెల 29న ఉదయము ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నికలను నిర్వహిస్తారు. మధ్యా హ్నం 1:30 గంటల నుంచి చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికలు నిర్వహించి ఆ తర్వాత సభ్యులతో తొలి సమావేశం నిర్వహిస్తారు. చైర్మన్. వైస్ చైర్మన్ తో పాటు ఒక్కో తరగతి నుండి ముగ్గురు ఎన్నికైన తల్లిదండ్రులు ఎస్ఎంసి కమిటీలో సభ్యులుగా ఉంటారు. వీరితోపాటు మరో ఐదుగురిని ఎక్స్ అఫీషియో సభ్యులుగా మరో ఇద్దరు కో అప్టేట్ సభ్యులుగా ఉంటారు. ప్రధానోపాధ్యాయుడు కమిటీ కన్వీనర్ గా వ్యవహరిస్తారు. అదే రోజు ఎన్నికైన కమిటీతో ప్రత్యేక సమావేశం జరుగుతుంది.

**అనుచరుల గెలుపు కోసం.**

తెలంగాణ రాష్ట్ర కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక, అసెంబ్లీ ఎన్నికల తర్వాత తొలిసారి ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీల ఎన్నికలను నిర్వహిస్తుంది. దీంతో తమ అనుచరులే గెలుపు సాధించాలనే లక్ష్యముతో అధికార, ప్రతిపక్ష రాజకీయ పార్టీల నాయకులు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. రాజకీయంగా తమ అనుచరులను గెలిపించుకునేందుకు ఆయా పార్టీల నాయకులు పిల్లల తల్లిదండ్రులతో సమాయత్తమవుతున్నారు.

**సమర్థవంతంగా నిర్వహిస్తాం.**

**ఆరేపల్లి రాజయ్య (ఎంఈఓ)**

పాఠశాల యాజమాన్య కమిటీల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వర్తిస్తాం. మండలంలో 44 నూతన ఎస్ఎంసి కమిటీలు ఏర్పడనున్నాయి. విద్యార్థుల తల్లిదండ్రుల జాబితాను ప్రధానోపాధ్యాయుల ద్వారా సిద్ధం చేశాము. అవసరమైన ఓటరు జాబితా తయారు చేసుకుని మంచి వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించాం.

## రాజన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు

**సూర్య వేములవాడ**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి ఆదివారం భక్తుల పోటెత్తారు. వివిధ ప్రాంతాలనుంచి ఆలయానికి చేరుకున్న భక్తులతో పరిసరాలన్నీ సందడిగా మారాయి. ధర్మగుండంలో స్నానాలు చేసిన భక్తులు తెల్లవారుజాము నుండి స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు క్యూ లైన్లలో బారులు తీరారు. గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కోడెమొక్కులు చెల్లించుకున్నారు. ప్రాంగణంలోని పరివార దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. కళాభవన్లో జరిగిన సత్యనారాయణ స్వామి వ్రతాలు స్వామివారి నిత్య కళ్యాణాల్లో భక్తులు పాల్గొన్నారు. పట్టణంలోని శ్రీ భీమేశ్వర ఆలయం బద్దిపోచమ్మ ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. అధికంగా ఉండటంతో ఆదివారం రాత్రి నిరంతరంగా భక్తులకు స్వామివారి దర్శనం కల్పించారు.

## త్రాగునీరు అందక అవస్థలు పడుతున్న ప్రజలు

*(మొదటి పేజీ తరువాయి)*

సమస్యను పరిష్కారం చేయడం పట్ల ,మిషన్ భగీరథ నీటి ఆధారిత కుటుంబాలు మరియు ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో మిషన్ భగీరథ కు సంబంధించిన డి ఈ ని చరవాణి ద్వారా సంప్రదించగా పది రోజుల క్రితమే నీటి సరఫరా ఆగిపోయిందని,చెడి పోయిన మోటార్ పంపు సెట్ పునరుద్ధరించడానికి గుజరాత్ పంపినట్లుగా తిరిగి రావడానికి మూడు నుంచి నాలుగు రోజులు పడుతుందని తెలిపారు. విషయం తెలిసిన ప్రజలు నీటి సరఫరా ఆగిపోయి పది రోజులు గడుస్తున్నప్పటికి, నిత్యవసరమైన టువంటి నీటిని అందించడం లో నిర్లక్ష్యం వహించడంపై , అసలు నీళ్లు వస్తున్నాయా లేదా అని తెలుసుకునే ఫీల్డ్ ఆఫీసర్ ఏం చేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఇకనైనా సంబంధిత సిబ్బంది, జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని మిషన్ భగీరథ నీటి సరఫరా యధాతధంగా కొనసాగించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు

## బంగారు మైసమ్మ తల్లి దర్శనం చేసుకున్న మాజీ ఎంపీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నారాదాసు వసంత్ రావు , స్రవంతమ్మ, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డులో ఇంటిలో వెలిసిన బంగారు మైసమ్మ తల్లి కి భక్తులు అభిషేక కార్యక్రమం, ఒడిబోయ్యం తో ""బోనం"" సమర్పించి, యట పిల్లలతో మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ముఖ్య అతిథులుగా విచ్చేసిన కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ ,కరీంనగర్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామ కృష్ణ ,కరీంనగర్ బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరి శంకర్ , కరీంనగర్ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మెన్ పొన్నం అనిల్ కుమార్ బంగారు మైసమ్మ తల్లి అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించిన అనంతరం వారికి శాలువాతో ఘనంగా సత్కరించి , అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నరు.ముఖ్య అతిథులకు , భక్తుల%శీ%దరికీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి అమ్మవారి తీర్థ,ప్రసాదాలు అంద జేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో %ఎ=ూ% బలగం బ్రదర్స్ నారదాసు వసంతరావు, హౌసింగ్ బోర్డ్ ఏడవ డివిజన్ ప్రెసిడెంట్ మోహన్ రావు , పల్లవి స్వచ్ఛంద సేవా సంస్థ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు వొడ్నాల రాజు , జక్కుల నాగరాజు , దూలం సంపత్ , పెరుమండ్ల అభిషేక్ , అనిల్ ముదిరాజ్ ,మదు పటేల్ , తోడంగా హరీష్ యాదవ్ తదితరులు అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హర్కర నియామకం పట్ల సంబరాలు

**సూర్య-గోదావరిఖని:**



తెలంగాణ ప్రభుత్వ (ప్రోటోకాల్, పబ్లిక్ రెలేషన్స్) సలహాదాలుగా ఇక్కడికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత హర్కర వేణుగోపాల్ రావు నియామకం పట్ల ఆ పార్టీ శ్రేణులు ఆదివారం పట్టణంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ మేరకు రామగుండం పట్టణంలో స్థానిక యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వాజీద్ ఖాన్ మస్జీద్ టర్నింగ్ లో బాణాసంచా కాల్చి సంబరాలు చేపట్టడం కనిపించింది. ఈ సందర్భంగా వాజిద్ ఖాన్ మాట్లాడుతూ రామగుండం ప్రాంతానికి చెందిన ముద్దుబిడ్డగా పేరు గడిచిన హర్కర వేణుగోపాల్ రావు కు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సముచిత స్థానం కల్పించడం హర్షణీయమని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పళ్ళికొండ శ్యామ్, ఎండీ.రహీమ్, ఆరుముల్ల బాబు, అంతర్గాం మండల కాంగ్రెస్ నాయకుడు మందాల నరేందర్, రియాజ్, అలీ, జావేద్ ఖాన్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన అంతర్జాతీయ చెస్ పోటీలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ పట్టణంలో విశ్వనాథ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ రోడ్ లోని వైశ్య భవన్ లో గత మూడు రోజులుగా జరుగుతున్న ఫస్ట్ కరీంనగర్ ఆల్ ఇండియా బిలో 1600 చదరంగ పోటీలు ఘనంగా ముగిశాయి .ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సివిల్ సప్లై రాష్ట్ర మాజీ చైర్మన్ ,మాజీ మేయర్ రవీందర్ సింగ్ , ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, డాక్టర్ ధోని శ్రీనివాస్ ఎండి రేడియాలజిస్ట్ లు హాజరై గెలుపొందిన విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. రవీందర్ సింగ్ మాట్లాడుతూ చెస్ ప్రాచీన క్రీడా అని జ్ఞాపకశక్తి పెంపొందిస్తుందని విద్యార్థులు ఈ క్రీడను అలవర్చుకోవాలని పేర్కొన్నారు.ఈ టోర్నమెంట్ను నిర్వహించిన విశ్వనాథ్ చెస్ అకాడమీ నిర్వాహకులు అంతగిరి విశ్వనాథ్ ప్రసాద్ ,టోర్నీ కన్వీనర్ ఏ రాజేంద్రప్రసాద్ లను అభినందించారు. అనంతరం కన్న కృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రీడ మెదడుకు మేత అని అభివర్ణించారు ఇలాంటి అంతర్జాతీయ టోర్నమెంట్లకు వైశ్య భవన్ వేదికగా నిర్వహించడం చాలా ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో జరిగే మరిన్ని టోర్నమెంట్లకు మా వంతు పూర్తి సహకారం అందిస్తామని వారు తెలియజేశారు .అనంతరం ప్రముఖ వైద్యులు ఎండి రేడియాలజిస్ట్ ధోని శ్రీనివాస్ మాట్లాడుతూ టోర్నీ నిర్వాహకులను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని టోర్నమెంట్ను నిర్వహించాలని ఆకాంక్షించారు. అనంతరం పిఆర్టియు జిల్లా అధ్యక్షులు గోన శ్రీనివాస్ మాట్లాడుతూ చదరంగా క్రీడ విద్యార్థుల్లో మేదస్సు పెంపొందిస్తుందని పేర్కొన్నారు టోర్నీ నిర్వాహకులు అంతగిరి విశ్వనాథ్ ప్రసాద్ మాట్లాడుతూ కరీంనగర్లో చెస్ క్రీడాకారుల అభివృద్ధి కొరకై అవగాహన కొరకైఅంతర్జాతీయ చెస్ టోర్నమెంట్ లను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. క్రీడాకారుల నైపుణ్యం పెంపొందించే దిశగా స్థానిక జ్యోతి నగర్ లో విశ్వనాథ్ చెస్ అకాడమీ ప్రతిరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. కరీంనగర్ ప్రాంత చస్ క్రీడాకారులు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ టోర్నమెంట్ లో భాగంగా సుమారు 12 రాష్ట్రాల నుండి చెస్ క్రీడాకారులు పాల్గొనడం జరిగిందని సుమారుగా 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు ఏ రాజేంద్రప్రసాద్ తెలియజేశారు. అనంతరం టోర్నమెంట్ చీఫ్ ఇంటర్నేషనల్ ఆర్బిటర్ చంద్ర మౌళి గారు మాట్లాడుతూ టోర్నమెంట్ చాలా ఆసక్తికరంగా జరిగిందని తెలిపారు చీఫ్ పిడి ఆర్బిటర్లుగా శ్రుంజయ్,కుషి వ్యవహరించి విజేత లను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ సహాయ కులుగా కొప్పర్తి శివయ్య ,ఏ కుమార్ , శ్రేయ, ఏ రాజేంద్ర, జగన్ పాల్గొన్నారు.

## నేడు అయోధ్య రామమందిరంలో 'ప్రాణ ప్రతిష్ఠ' (ప్రతిష్ఠాపన) జరుగుతున్న నేపథ్యంలో మహిళలు ప్రత్యేక పూజలు చేస్తూ దీపాలతో ఇంటిని అలంకరిస్తున్నారు. మహత్తరమైన సందర్భంగా మహిళలు పూజల కోసం విగ్రహాలను కొనుగోలు చేస్తూ సందడి చేశారు. యువకులు సైతం రామభక్తి చాటుతూ దేహం పై టాటూలు వేసుకుంటు కనిపించారు.

**సూర్య కరీంనగర్/పెద్దపల్లి**





## రైళ్లపై రాళ్లు రువ్వితే కఠిన చర్యలు

**- రైల్వే సిఐ హెచ్చరిక**

**సూర్య జమ్మికుంట**

శనివారం రాత్రి జమ్మికుంట రైల్వే స్టేషన్ దాటిన తరువాత మడిపల్లి రైల్వే గేట్ కి దగ్గరలో గుర్తు తెలియని వ్యక్తులు పుణె– కాజీపేట్ ట్రైన్ పై రాళ్ళు విసిరారు పలువురు ప్రయాణికులు ఫిర్యాదు చేయగా ఆదివారం రైల్వే పోలీసులు జమ్మికుంటకు చేరుకున్నారు మడిపల్లి రైల్వే గేట్ వద్ద జమ్మికుంట రైల్వే స్టేషన్ ముందు ప్రజలకు అవగాహన కల్పించారు రైల్వే సీఐ రాంమూర్తి హెడ్ కానిస్టేబుల్ తిరుపతి ఆధ్వర్యంలో పబ్లిక్ తో అవాగాహన కార్యక్రమం నిర్వహించారు సిఐ మాట్లాడుతు రైలు బండి పై రాళ్లు విసరడం వలన రైలులో వెళ్ళే ప్రయాణికులకు గాయాలు కావడం ప్రాణాపాయం కలిగే అవకాశం ఉంటుందని వారి ప్రయాణానికి అంతరాయం కలుగుతుందని తెలిపారు రైల్వే ఆస్తులకు నష్టము కలుగుతుందని ఇలాంటి విధ్వంస చర్యలకు పాల్పడే వారి పట్ల చట్ట పరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించబడతారని హెచ్చరించారు రైల్వే లైను పరిసర గ్రామాల ప్రజలు ఈ విషయంపై అవగాహన పెంచుకొని రైల్వే ఆస్తులను కాపాడాలని కోరారు

## తెలుగుదేశం పార్టీ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామా రావు 2024 నూతన సంవత్సర క్యాలండర్ ను ఎన్టీర్ వీరాభిమాని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కళ్యాడపు ఆగయ్య శనివారం రోజున కరీంనగర్ పార్లమెంట్ తెలుగుదేశం కార్యాలయం లో ఎన్టీఆర్ అభిమానులు,పార్టీ నాయకులతో కలసి ఆవిష్కరించినారు.ఈ కార్యక్రమంలో పార్టీ ముఖ్యనాయకులు కళ్యాడపు ఆగయ్య, సాయిల్ల రాజమల్ల య్య, సందబోయిన రాజేశం, భసాలత్ ఖాన్, ఇట్ట మల్లేశం, ఎం డి. మహబూబ్ ఖాన్, రొడ్డ శ్రీధర్, ఎర్రోజు హయగ్రీవ చారి, రోడ్డ శ్రీనివాస్, ఆకుల కాంత య్య, వేల్మల లక్ష్మణ్ రావు, దేశ నరేందర్ దత్తు, సర్దార్ జోగెందర్ సింగ్, తుంగ బాబురావు, సిద్దంశెట్టి నర్సయ్య, బుర్ర రామచంద్రం గౌడ్, పోతుల రాజేష్, మేకల రాయమల్లు, ఉల్లేందుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ట సందర్భంగా అపర భద్రాద్రిలో ప్రత్యేక పూజలు.

**సూర్య, ఇల్లందకుంట**

అయోధ్య రామాలయంలో శ్రీరాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సోమవారం అపర భద్రాద్రి గా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానములో ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు జరుపబడునని అనంతరం భక్త బృందంచే భజనలు కీర్తనలు నిర్వహించబడునని అలాగే చిందు యక్షగాన కళాబృందం వారిచే శ్రీ రామాయణ కళారూపం ప్రదర్శన గావించబడునని ఆలయ ఈవో కందుల సుధాకర్ తెలిపారు. అంతేకాకుండా దేవాలయ ఆవరణలో శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించడానికి ప్రత్యేకంగా ఎల్ఈడి స్క్రీన్లను ఏర్పాటు చేశామన్నారు. అంతేగాక దేవాలయం నందు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడమే కాకుండా శ్రీ స్వామి వారి ప్రసాదాన్ని భక్తులకు అందజేస్తామన్నారు. సాయంత్రం సహస్ర దీపోత్సవం జరుపబడునని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుతున్నారు.



## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**- మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ ఉద్యోగుల సమస్యలను గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఉద్యోగుల సంఘం నాయకులకు హామీ ఇచ్చారు. తెలంగాణ ఉద్యోగుల సంఘం 2024 క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ 317 జీవో ద్వారా ఉద్యోగులకు జరిగిన అన్యాయాన్ని సీఎం దృష్టికి తీసుకువెళ్లి ఉద్యోగులకు న్యాయం చేస్తామని అన్నారు. భార్యాభర్తల కేటగిరి ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా చైర్మన్ జక్కోజు వెంకటేశ్వర్లు, ఉమ్మడి జిల్లా ముఖ్య సమన్వయకర్త మహమ్మద్ ఫయాజ్ అలీ కోఆర్డినేటర్ నాగేందర్ సింగ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు విజయభాస్కర్ ఉపాధ్యక్షులు బండ శ్రీనివాస్ కార్యదర్శులు కర్నే రవీందర్ ,రఫే, తిరుపతి చారి, బి.కనకయ్య , పి. సత్యనారాయణ, సంపత్ రెడ్డి, కిరణ్, జి.కనకయ్య పాల్గొన్నారు.

## 317 జీ ఓ తో సిపిఎస్ ఉద్యోగులకు తీవ్ర నష్టం జరిగింది

**- టిసిపిఎస్ఈఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్**

**సూర్య గన్నేరువరం**



గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయంతో ఉద్యోగుల పాలిట శాపంగా మారిన 317 జీ ఓ పరిష్కారం కావాలి అంటే రాష్ట్రంలోని ప్రతి ఉమ్మడి జిల్లాలను జోన్లు గా ఏర్పాటు చేయాలని టిసిపిస్ఈఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ అన్నారు. ఆదివారం మండలంలోని గుండ్ల పల్లిలో మాట్లాడుతూ 317జీ ఓ ద్వారా ప్రతి శాఖలో జూనియర్లుగా ఉన్న సిపిఎస్ ఉద్యోగులు తమ స్థానికతను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు పుట్టిన జిల్లాను వదిలి వేరే జిల్లాలో ఉద్యోగం చేస్తే అది స్థానికత ఎలా అవుతుందని అన్నారు. స్థానికతను కోల్పోయిన ప్రతి సిపిఎస్ ఉద్యోగి నరకయాతన అనుభవిస్తున్నారని అన్నారు. నూతన ప్రభుత్వం పై ప్రభుత్వ ఉద్యోగులకు ఉపాధ్యాయులకు తమ సమస్యలు పరిష్కార మవుతాయని నమ్మకం ఉందని అన్నారు. ప్రభుత్వం భవిష్యత్ లో జిల్లాల కుదింపు ఆలోచన ఉంది కాబట్టి ఉమ్మడి జిల్లాలను జోన్ లుగా ఏర్పాటు చేసినట్లు అయితే ఉద్యోగుల సమస్యలు అయిన స్పౌస్ లాంటి అన్ని సమస్యలు కూడా పరిష్కారం అవుతాయి అనే ఆశా భావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న జోన్లు భౌగోళికంగా ఇబ్బందికరంగా ఉన్నాయని కొత్తగా చేరే ఉద్యోగులకు సైతం అనుకూలంగా ప్రస్తుత జోన్లు లేవని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ చూపి ఉమ్మడి జిల్లాలను జోన్లుగా ఏర్పాటు చేయాలని కోరారు. లేనియెడల 317జీవోను పూర్తిగా రద్దు చేయాలని అన్నారు

## యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలి

**సూర్య, చొప్పదండి**



యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని తద్వారా మరో 4గురుకి ఉపాధి కల్పించాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సూచించారు. చొప్పదండి పట్టణంలో దుర్గా భవాని రెస్టారెంట్ ను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదివారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ భూమారెడ్డి,కౌన్సిలర్లు పెరుమాళ్ళ మానస గంగయ్యగౌడ్, కొట్టే అశోక్, మాదూరి శ్రీనివాస్, కొత్తూరు నరేష్, నలమాచు రామకృష్ణ,జిల్లా కిసాన్ సెల్ ఫోరం అధ్యక్షులు పురం రాజేశం,మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న,జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుర్రం రమేష్ గౌడ్,జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కడారి శంకర్, మండల ఉపాధ్యక్షులు సంబోజీ సునీల్,మాజీ సర్పంచ్ మునగాల సుధాకర్ గౌడ్,మండల వైస్ ఎంపీపీ విజయలక్ష్మిమునిగాల చందు, చీకటి కుమారస్వామి, నిజానాపురం చందు, గుంటి స్వరూప, మాజీ సర్పంచ్ గుంటి మల్లయ్య,నీట్టు వేణు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మంత్రి

**సూర్య చిగురు మామిడి....**



చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాక అధ్యక్షుడు ఇనుగల శ్రీనివాస్ రెడ్డి కుమార్తె నూతన వస్త్ర ధారణ, గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు ఠాగూర్ రానా ప్రతాప్ సింగ్ కుమారుడు పుట్టినరోజు వేడులకు హాజరై చిన్నారులను బీ సీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీర్వదించారు. ఈ వేడుకల్లో జెడ్పిటిసి గీకురు రవీందర్ మండల పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కిషన్ సెల్ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి మండల ఉపాధ్యాయులు ఠాకూర్ నరేందర్ సింగ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షాబుద్దీన్, పిల్లి తిరుపతి, గుల్ల రవి , ఠాకూర్ దిలీప్ సింగ్, బోయిని వంశీ కృష్ణ , ఠాకూర్ జితేందర్ సింగ్ , నరేందర్ కోహెడ మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి సోషల్ మీడియా మండల చిగురుమామిడి కన్వీనర్ బోయిన వేణుగోపాల్, గుల్ల శ్రవణ్, నారాయణపురం మల్లేశం , పిల్లి కొమురయ్య, మర్రి శ్రీనివాస్ , ఓదాలు , ఐలయ్య , తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి కేంద్రాలను పరిశీలించిన రెవిన్యూ సిబ్బంది

**సూర్య, ఇల్లందకుంట**

ఈనెల 20, 21 తేదీలలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కేంద్రాలను ఇల్లందకుంట తాసిల్దార్ రాణి ఆధ్వర్యంలోని రెవిన్యూ సిబ్బంది పరిశీలించారు. ఈ బూత్ స్థాయి కేంద్రాల ద్వారా కొత్తగా ఓటరు నమోదు చేసుకునే వారి అప్లికేషన్స్ మరియు ఓటర్ కార్డులో మార్పులు చేర్పులకు సంబంధించిన అప్లికేషన్స్ ను తీసుకోవడం జరిగిందని గిరిధవర్ రవి తెలిపారు.

# హబ్సీపూర్ సర్పంచ్ జైలుకెళితే కాంగ్రెస్ కు ఏం సంబంధం..

**- ఎమ్మెల్యే వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకుల ఆగ్రహం..**

**సూర్య జగిత్యాల**

హబ్సీపూర్ సర్పంచ్ జైలుకెళితే కాంగ్రెస్ కు ఏం సంబంధమని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో ఆదివారం కాంగ్రెస్ నాయకులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, జగిత్యాల రూరల్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జున్ను రాజేందర్, కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ హత్యానేరంపై జైలుకెళ్లిన హబ్సీపూర్ సర్పంచ్ ను స్థానిక ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పరామర్శించిన అనంతరం అధికార పార్టీ ప్రతినిధి నాయకుల ప్రోద్బలంతోనే హబ్సీపూర్ సర్పంచ్ రాజేశ్వర్రెడ్డిని జైలుకు పంపించారనే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.రాజకీయ కుట్రతో కాంగ్రెస్ నాయకులపై కేసులు పెట్టించింది మీరు, చల్గల్లో కక్షగట్టి అక్రమంగా జున్ను రాజేందర్ పై కేసు పెట్టించారని, జాబితాపూర్ గ్రామ మాజీ ఎంపీటీసీ మారు గంగారెడ్డిపై కక్షపూరితంగా అట్రాసిటీ కేసు పెట్టించింది



మీరేనంటూ ఎమ్మెల్యే సంజయ్ పై విరుచుకుపడ్డారు. హబ్సీపూర్ గ్రామంలో ఉన్నప్పటికి మారు రాజేశ్వర్రెడ్డి పారిపోయినట్లు చూపించారని, నాలుగు నెలల క్రితం జరిగిన సంఘటనలో హత్యానేరంపై రాజేశ్వర్రెడ్డిని పోలీసులు అరెస్టు చేసి, జైలుకు పంపితే కాంగ్రెస్ కు ఏం సంబంధమని నిలదీ శారు. కేవలం కాంగ్రెస్ పార్టీపై బురదజ ల్లేందుకే నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శిం చారు. ఎమ్మెల్యే సంజయ్ వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే సంజయ్ నీ మంచి వైద్యుడికి చూపించాలని జున్ను రాజేందర్ బీఆర్ఎస్ కార్యకర్తలకు సూచించారు. నాలుగు దశాబ్దాలుగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఏ పార్టీ కార్యకర్తపై కూడా కక్ష కట్టలేదు. అదే నిజమైతే అన్ని పార్టీల కార్యకర్తలు జీవన్ రెడ్డి వెంటే ఉండేవారని అన్నారు. సర్పంచ్ రాజేశ్వర్రెడ్డి వేధింపులతోనే తన కుమారుడు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంటే, కనీసం ఎలా జరిగింది అని ఎమ్మెల్యే పరామర్శించలేదని, నాకు కార్యక ర్తలే ముఖ్యమన్నారని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారని బాధితుడు మ్యాడం రవి వాపోయారు. గతంలో కూడా తనపై అట్రాసిటీ కేసు కూడా నమోదు పెట్టించి, వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. నా కొడుకు ప్రాణం పోవడానికి కారణమే సర్పంచ్ అని స్పష్టం చేశారు. ఇప్పటికి రాత్రివేళ మా ఇంటి వద్ద బైక్ పై తిరుగుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాధాకిషన్, నారాయణ రెడ్డి, ముస్కు దామోదర్రెడ్డి, గంగాధర్, ఎంపీటీసీ గంగన్న ,భూమారెడ్డి, శంకర్, శేఖర్ పాల్గొన్నారు.




## మండల కేంద్రంలో శ్రీరాముడి జెండాలు పంపిణీ

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలోని సీతారామాలయం రామ భక్తుల ఆధ్వర్యంలో భక్తి భావన పెంపొందించాలని ఉద్దేశంతో భక్తులకి శ్రీరాముడు జెండాలను కొడిమ్యాల రామభక్తులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాముడి లోక కళ్యాణార్థం ఈనెల 22న జరుగుతున్న శ్రీరామచంద్రమూర్తి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు దశాబ్దాల కల నెరవేరుతున్న ఈ సందర్భంలో ఈ ప్రాంతమంతా జైశ్రీరామ్ అనే నామ స్మరణంతో గ్రామమంతా మారు మ్రోగాలని అన్నారు ప్రతి ఇంటిపై ఆ శ్రీరాముడు జెండాని ఎగురవేయాలని పిలుపునిచ్చారు రేపు అనగా సోమవారం అయోధ్యలో రామ మందిరాన్ని ప్రారంభోత్సవం చేయబోతున్న శుభ సందర్భంలో రామ భక్తులు ఇలాంటి కార్యక్రమం చేపట్టినందుకుగాను వారిని గ్రామ ప్రజలందరూ అభినందించారు ఈ కార్యక్రమంలో శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ రామ భక్తులు పాల్గొన్నారు

## కేజీవీల్స్ తో తప్పని తిప్పలు

**సూర్య, కోరుట్ల రూరల్:**



మండలంలోని పలు గ్రామాల్లో రోడ్డు పై కేజీవీల్స్ నడపడంతో రోడ్లు పాడైయిపోతున్నాయని వాహనదారులు గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనితో ప్రయాణికులకు తిప్పలు తప్పడం లేదని వారు వాపోతున్నారు. కేజీవీల్స్ రోడ్లపై నడపడంతో రోడ్లన్నీ గుంతలుగా ఏర్పడడంతో వాటిపై నుండి వాహనాలు నడపడంతో వాహనాలు పాడవడమే కాకుండా ఆరోగ్యం కూడా దెబ్బ తింటుందని, కేజీవీల్స్ రహదారులు నడపకూడదని నిబంధనలున్న వాటిని ఇష్టారాజ్యంగా నడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయా గ్రామాల సర్పంచులు గ్రామ కమిటీలు కేజీ వీల్స్ ట్రాక్టర్ యజమానులకు పలుమార్లు హెచ్చరించిన పెడచెవున పెట్టారంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వాలు రహదారులు వేయిస్తుంటే కేజీ వీల్స్ నడపడంతో రోడ్లు చెడిపోతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కేజీవీల్స్ తిప్పే ట్రాక్టర్స్ స్వాధీనం చేసుకుని సదరు యజమానులపై కేసులు నమోదు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేదంటే ప్రజల సొమ్ము నష్టంతో పాటు ప్రజల ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడుతుంది.

## ఘనంగా శ్రీ సీతా రాముల నగర సంకీర్తన

**సూర్య కోరుట్ల రూరల్**



కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామంలో జై శ్రీరామ్ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ సీతా రాముల విగ్రహాలతో నగర సంకీర్తన ఘనంగా నిర్వహించారు.ఈ నెల 22 నా అయోధ్యలో ఆలయ ప్రారంభం జరగబోతున్న సందర్భంగా అయిలాపూర్ గ్రామంలో స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో ఉదయం శ్రీ సీతా రాముల కళ్యాణం, హెూమం నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. సంకీర్తనలో బాగంగా గ్రామంలో శ్రీ సీత రాముల వారి విగ్రహాలను ట్రాక్టర్ పై ఊరేగించారు. సోమవారం శ్రీ సీతా రాముల వారికి ప్రత్యేక పూజకు గ్రామ ప్రజలు అందరూ పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని నగర సంకీర్తన మండలి కోరారు. ఈ కార్యక్రమంలో పూజారి దప్పూరి మధుసూదన చార్యులు, జై శ్రీరామ్ సేవా సమితి సభ్యులు, హిందూ వాహిని సంఘ నాయకులు, వానర సేన సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సోషలిస్టు దేశాన్ని నిర్మించిన నాయకుడు కామ్రేడ్ లెనిన్

**- సీపీఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్**

**సూర్య జగిత్యాల టౌన్**



ప్రపంచంలోనే మొదటి సోషలిస్టు దేశాన్ని నిర్మించిన నాయకుడిగా కామ్రేడ్ లెనిన్ చరిత్రలో నిలిచిపోతాడని సీపీఐ జగిత్యాల జిల్లా కార్యదర్శి వెన్న సురేష్ అన్నారు.భారత కమ్యూనిస్టు పార్టీ జగిత్యాల జిల్లా సమితి ఆధ్వర్యంలో కామ్రేడ్ లెనిన్ 100 వ వర్ధంతి వేడుకలు జిల్లా పార్టీ కార్యాలయంలో ఆదివారం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల జిల్లా సమితి కార్యదర్శి వెన్న సురేష్ మాట్లాడుతూ మార్క్సిజం సిద్ధాంతమే కాదు ఆచరణాత్మక రాజకీయ విధానమని నిరూపించిన వ్యక్తిగా కామ్రేడ్ లెనిన్ గుర్తుండిపోతారని పేర్కొన్నారు. శ్రామిక వర్గానికి లెనిన్ చూపిన మార్గమే అనివార్యమైన పరిస్థితి అని నిరూపించిన వ్యక్తిగా సోషలిస్టులు , కమ్యూనిస్టులు గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీగాధ దేవదాస్, కోరుకంటి శ్రీనివాస్, వెన్న మహేష్ పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

**సూర్య జగిత్యాల**



ఏఐఎస్ఎఫ్ జగిత్యాల జిల్లా కౌన్సిల్ అద్వరంలో 10వ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్టు జగిత్యాల పట్టణ అధ్యక్షుడు శివ సాయి రెడ్డి తెలిపారు. పట్టణ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 20 ఏళ్ల నుంచి 10వ తరగతికి ప్రతిభా పరీక్ష నిర్వహిస్తోంది కావున 10వ తరగతి విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. 10 తరగతి ప్రతిభ పరీక్ష రుసుము రూ. 30 కావున 10 తరగతి విద్యార్థులందరూ పరీక్షలో పాల్గొనాలన్నారు. పరీక్షలో టాపర్లకు బహుమతి ఇవ్వబడుతుంది.ఈ పరీక్ష పాలిసెట్,ఐఐటి వంటి భవిష్యత్ పోటీ పరీక్షలలో సహాయపడుతుంది తద్వారా విద్యార్థులు మంచి కళాశాలల్లో సీటు సాధించే అవకాశం ఉంటుందన్నారు. టాలెంట్ టెస్ట్ జనవరి 24 నుంచి నిర్వహిస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సంయుక్త కార్యదర్శి రాహుల్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు నాగరాజ్, బాలికల కౌన్సిల్ సభ్యులు సౌమ్య, నాగరాణి పాల్గొన్నారు

## ప్రధాన పిలుపు మేరకు స్వచ్ మందిర్

**సూర్య, కోరుట్ల టౌన్:**



ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు స్వచ్ మందిర్ లో భాగంగా ఆదివారం పట్టణంలోని బాలాజీ రోడ్ లో గల హనుమాన్ మందిరంలో భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో శుద్ధి చేసారు. అలాగే సోమవారం అయోధ్యలో జరిగే రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని వీక్షించి సాయంత్రం ప్రతి ఒక్కరూ ఇంట్లో 5 దీపాలు వెలిగించాలని వెంకటేష్ కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు చిరుమల్ల దనుంజయ్, బీజేవైఎం అధ్యక్షులు కలాల సాయి చందు, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు చెట్లపెల్లి సాగర్, ప్రధాన కార్యదర్శి గోనెల రాజశేఖర్, సీనియర్ నాయకులు వాళ్ళొజి నగేష్, ఉరుమాండ్ల నరేష్, బందరి వెంకటి, చేటిపెల్లి ఓం ప్రకాష్,ముల్క అంజనేయులు,చింతకింది గోపాల్, గడ్డం శేఖర్,మ్యాకల గణేష్, రమేష్, మిట్టపెల్లి గణేష్, ఆదిపెల్లి మహేష్ గౌడ్, నీలి ఆంజనేయులు, గంధ్ర వెంకటేష్,బింగి రాకేష్, అమ్ము పాల్గొన్నారు.

## రఘువపట్నంలో రామయ్య ఊరేగింపు-

**- నేడు హిందువుల కల నెరవేరుతున్న వేళ**

**సూర్య గొల్లపల్లి**



గొల్లపల్లి మండలం రామవపట్నం గ్రామంలో రామయ్య ఊరేగింపు గుండు ఆంజనేయస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సింగిరెడ్డి మోహన్ రెడ్డి మాట్లాడుతూ అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం నేడు జరుగుతున్న శ్రీరామ ప్రాణప్రతిష్ట శుభ సందర్భంగా ఆదివారం రామయ్య ఊరేగింపు కన్నుల పండుగగా జరిగిందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నా హిందువుల కళ నేటితో నెరవేరుతుందన్నారు. గ్రామంలో సోమవారం రామాలయంలో జరిగే పూజా కార్యక్రమాలలో కులమతలకు అతీతంగా రామఆంజనేయ భక్తులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## జగిత్యాల కవి కి హైదరాబాద్ లో సన్మానం

**సూర్య జగిత్యాల**



ప్రముఖ జాతీయ సోషల్ మీడియా గ్రూపు కవి 5వ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం హైదరాబాద్,నాచారం లో ఆదివారం జరిగింది. కార్యక్రమంలో ప్రముఖ ప్రజా కవి జయరాజ్,సినీ గేయ రచయిత మౌన శ్రీ మాల్లిక్, గ్రూపు అడ్మిన్ ముక్కెర.సంపత్ ఆధ్వర్యంలో నిర్వహించారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు నుండి వచ్చిన కవులు, కవయిత్రులు పాల్గొన్న ఈ కార్యక్రమం లో జగిత్యాల పట్టణానికి చెందిన కవి వోదెల.గంగాధర్ ని శాలువా, జ్ఞాపిక, ప్రశంసా పత్రం తో అతిథులు సన్మానించారు.అంతకుముందు కవులు తమ తమ కవితలను, అభిప్రాయాలను వెలిబుచ్చడం జరిగింది. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కి చెందిన గుండెటి రాజు,మాడిశెట్టి. శ్రీనివాస్, మార. విజయలక్ష్మి, మాడిశెట్టి. మల్లేశం, గట్ల. రమేష్,వెన్న. మహేష్, గట్ల. రాధకిషన్, గట్ల. ప్రతాప్ తో పాటు పలువురు అభినందనలు తెలిపడం జరిగింది.

## నేడు తిప్పాయపల్లి గ్రామ శివాలయం వద్ద అన్నదాన కార్యక్రమం

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని తిప్పాయపల్లి గ్రామం లోని శివాలయం ఆలయం వద్ద సోమవారం అన్నదాన కార్యక్రమం తిప్పాయపల్లి గ్రామ హిందూ బందువుల ఆధ్వర్యం లో నిర్వహిస్తున్నారు. అయోధ్య నగరం లో శ్రీ రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట జరుగుతున్న శుభ సందర్భంలో ఉదయం నుండి శివాలయం లో మధ్యహ్నం వరకు పూజ కార్యక్రమాలు జరుగుతాయి.మధ్యాహ్నం దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నా అని ఈ కార్యక్రమం లో గ్రామం లోని ప్రతి హిందు బాందవులు పెద్ద ఎత్తున పాల్గొని హిందూ బందువుల ఐక్యత ను చాటి భగవంతుని ఆశ్శిస్సులు తీసుకోవాలి అని తిప్పాయపల్లి గ్రామ హిందూ బాదవులు కోరుతున్నారు.

## కొనసాగుతున్న జీడి పీడి గ్రామసభలు

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని వెంకటాపూర్ నాగులపేట గుమ్లాపూర్ సంగెం ధర్మారం గ్రామాల్లో ఆయా గ్రామపంచాయతీలో జిడిపిడి గ్రామ సభలు ఆదివారం నిర్వహిం చారు. 2024-2025 కు సంబంధి ంచిన గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ కొరకు మండల శాఖల అధికారులతో ఆయా గ్రామాల అభివృద్ధి పనుల సమాచారాన్ని సేకరించి పనులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ నీరజ సర్పంచులు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన బాలికా సాధికారత కమిషన్-2023 ఫాలో-అప్ వర్క్‌షాప్

**సూర్య-గోదావరిఖని:**



రామగుండం ఎన్టీపీసీ ఆధ్వర్యంలో ఇక్కడ జరుగుతున్న బాలిక సాధికారత కమిషన్-2023 ఫాలో-అప్ వర్క్‌షాప్ ముగింపు వేడుక ఆదివారం సాయంత్రం జరిగింది. ఈ వేడుక ఇక్కడి ఎన్టీపీసీ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు నేతృత్వంలో జరిగింది. ఈ సందర్భంగా దీప్తి మహిళా సమితి వైస్ ప్రెసిడెంట్ ఉర్జ్‌స్వాలా దేశాయ్ బాలిక సాధికారత మిషన్ కార్యక్రమం, సమాజంపై దాని ప్రభావం గురించి అందరికీ వివరించారు. అనంతరం ఈ మిషన్ లో పాల్గొన్న అమ్మాయిలు యోగా, స్పీచ్‌లు, మైమ్ షోలు, డ్యాన్స్ యాక్ట్‌తో సహా విభిన్న ప్రదర్శనలను ప్రదర్శించారు. బాలిక సాధికారత మిషన్ కి ముందు, తర్వాత వారి పరివర్తనలను ఇందులో వివరించడం కనిపించింది. అనంతరం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు మాట్లాడుతూ అమ్మాయిలు ఆత్మవిశ్వాసం, ధైర్యంతో ప్రదర్శించిన అన్ని ప్రదర్శనలు అద్భుతంగా ఉన్నాయని కొనియాడారు. ఇట్టి వర్క్‌షాప్‌ను విజయవంతంగా పూర్తి చేసినందుకు ప్రతి ఒక్కరినీ అభినందించారు. చివరిగా ఇట్టి మిషన్ లో పాల్గొన్న బాలికలందరికీ సర్టిఫికెట్లు, ట్రాక్‌సూట్‌లను అతిథులు అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం ఎన్టీపీసీ ప్రాజెక్టుకు చెందిన వివిధ విభాగాలకు చెందిన జనరల్ మేనేజర్లు, హెచ్‌ఓడి లు, దీప్తి మహిళా సమితి సీనియర్ సభ్యులు, యూనియన్, అసోసియేషన్ల ప్రతినిధులు, పలువురు ఉద్యోగులు, బాలిక సాధికారత మిషన్ బాలికలు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## చలో కొయ్యూరు కరపత్రాల ఆవిష్కరణ

**సూర్య మంథని**

రమాబాయి అంబేద్కర్ సేవలు మరువలేనివని ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు లింగమల్ల శంకర్, రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల పోచయ్యలు పేర్కొన్నారు. రమాబాయి అంబేద్కర్ జయంతి మహోత్సవాన్ని పుష్కరించుకొని చలో కొయ్యూరు కార్యక్రమం కరపత్రాలను అల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఆదివారం మంథని పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఆల్ ఎంప్లాయిమెంట్ సొసైటీ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళేశ్వరం జోనల్ స్థాయిలో రమాబాయి అంబేద్కర్ గొప్పతనాన్ని చాటిచెప్పేలా చలో కొయ్యూరు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని వారు వెల్లడించారు. శతాబ్దాలుగా వర్గ, వర్ణ విభజనలతో అతలాకుతలంతో ఉన్న భారత సమాజ ధర్మాన్ని ప్రశ్నించి నిలదీసి సమధర్మం సమన్యాయం ఏర్పాటుచేసిన రమాబాయి అంబేద్కర్ జీవన గమనాన్ని అర్థం చేసుకుంటే ఆమె కూడా ఆయన మార్గమే ఆమోదించినట్లు స్పష్టపడుతుందని వారు వివరించారు. అన్ని వర్గాల వారు చలో కొయ్యూరు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా వారు పేర్కొన్నారు. ఛలో కొయ్యూరు కార్యక్రమం ఫిబ్రవరి నెల 11న మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించబడుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ సొసైటీ కాళేశ్వరం జోనల్ ప్రచార కార్యదర్శి బడికెల కృష్ణ, పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షుడు బోగే చంద్రశేఖర్, ఆల్ యూత్ యూనియన్ కాళేశ్వరం జోన్ అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్, ఉపాధ్యక్షుడు బండి సుధాకర్, ప్రధాన కార్యదర్శి కందుగుల కుమార్, మల్హార్ మండల అధ్యక్షుడు రాగం కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బల్మూరి వెంకట్‌కు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు డా. బల్మూరి వెంకట్ కు ఎమ్మెల్యే కోటా లో ఎమ్మెల్సీ పదవి కేటాయించిన సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ కాంగ్రెస్ నాయకులు డా. బాల్మూరి వెంకట్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వెంకట్ కు శుభాకాంక్షలు తెలిపిన వారిలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, పెద్దరాతుపల్లి సర్పంచ్ ఓరుగంటి కొమురయ్య గౌడ్. కాల్వ శ్రీ రాంపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాజనవేన సదయ్య, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ మస్రత్, మాజీ సర్పంచ్ లు మాదాసి సతీష్, ఎండి కలిముద్దీన్, నాయకులు కల్వల శ్యామ్ తదితరులు ఉన్నారు.

## పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ జడ్పిటిసి

**సూర్య ముత్తారం**



లముత్తారం మండలంలోని పారుపల్లి గ్రామ పంచాయతీ పరిదిలోని శాత్రాజ్ పల్లి గ్రామంలో భీముని ఓదమ్మ ఆదివారం మరణించగా ఆమె పార్థివదేహాన్ని ముత్తారం మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు సందర్శించి, నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసి, నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ప్రజా పాలనలో పెద్దపీట

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ**

**సూర్య ముత్తారం**



దివ్యాంగులకు ప్రజా పాలనలో పెద్దపీట వేశామని, మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో జిల్లాలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. ముత్తారం మండల పీహెచ్ సీలో కూడా ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసినట్లు ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని దివ్యాంగులకు సదరన్ స్లాట్ బుకింగ్ లో ఏర్పడుతున్నటువంటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో జిల్లా కలెక్టర్ సోమవారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా వికలాంగులకు సదరన్ సర్టిఫికెట్ కు స్లాట్ బుకింగ్ లో అవకాశం లభించకపోవడంతో నిజమైన లబ్ధిదారులు ఎవరైతే ఉన్నారో వారికి సదరం సర్టిఫికెట్ రావడం లేదని గుర్తించడం జరిగిందని, ఈ కార్యక్రమానికి సంబంధించి పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి దివ్యాంగులు అన్ని మండల కేంద్రాలలో పిహెచ్ సి డాక్టర్లు, ఎంపీడీవోలు, డి ఆర్ డి ఏ ల కు సంబంధించిన అధికారులు అందుబాటులో ఉండి వారికి సంబంధించినటువంటి వెరిఫికేషన్ పూర్తి చేసి వారి ఆధ్వర్యంలోనే స్లాట్ బుకింగ్ చేయడానికి నిజమైన లబ్ధిదారులకు సర్టిఫికెట్ అందజేయడానికి మార్పులు చేర్పులు చేయనున్నరన్నారు. దివ్యాంగులు ఎవరైతే సదరన్ సర్టిఫికెట్ లేనివారు ఫిజికల్ గా ఇబ్బందుల్లో ఉన్నవారు రేపు జరగబోయే మండల ఆరోగ్య ఉప కేంద్రంలో దివ్యాంగుల వెరిఫికేషన్ కు హాజరు కాగలరని, సదరన్ సర్టిఫికెట్ స్లాట్ బుకింగ్ ను అధికారులు ఆన్ లైన్ చేయనున్నందున ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ వినియోగించుకొవాలని కోరారు.

## శ్రీ భాగవత సప్తహం వింటే జన్మ సార్ధకం అవుతుంది

**- వేదమూర్తులు మంగళంపల్లి వేణుగోపాల్ శర్మ**

**సూర్య మంథని**



శ్రీ భాగవత సప్తాహం వింటే మానవుని జీవితం సార్థకమవుతుందని వేదమూర్తులు మంగళంపల్లి వేణుగోపాల్ శర్మ అన్నారు. వేదగడ్డగా ప్రసిద్ధిగాంచిన మంథని పట్టణంలోని దహగం లింగన్న జ్యోతి ల స్వగృహంలో నిర్వహించబడుతున్న భాగవత సప్తాహం సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవుడు తన జీవితంలో ఆధ్యాత్మికత పట్ల మనసును కేంద్రీకరిస్తే అందులో కలిగే ఆనందం వర్ణనాతీతం అన్నారు. శ్రీ భాగవతంలో శ్రీకృష్ణుని యొక్క ప్రబోధాలు విన్నటువంటి వారు తన జీవితాన్ని సార్థకథం చేసుకోవాలని తలంపు ఉద్భవిస్తుందన్నారు. మనిషి పుట్టినప్పటి నుండి మరణించే వరకు ఏది చేయాలో ఏది చేయకూడదు భాగవతం విన్నవారికి అవగాహతమవుతుందని ఆయన పేర్కొన్నారు. భాగవతం విన్నటువంటి వారు అందులోని భావాన్ని తన జీవితంలో ఆచరిస్తే జీవితాన్ని సార్థకత చేసుకున్నవారు అవుతారని ఆయన వెల్లడించారు. ఈ మధ్యకాలంలో ఆధ్యాత్మికత పెంపొందించుకోవడానికి ప్రతి ఒక్కరూ ఆసక్తి చూపుతుండడం ఎంతో శుభ పరిణామం అన్నారు. వేణుగోపాల్ శర్మ చెబుతున్న భాగవత ప్రవచనం వింటున్న భక్తులు ఎంతో మంత్రముగ్ధులయ్యారు.

## బూత్ స్థాయి కేంద్రాలను పరిశీలించిన రెవిన్యూ సిబ్బంది

**సూర్య, ఇల్లందకుంట**

ఈనెల 20, 21 తేదీలలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కేంద్రాలను ఇల్లందకుంట తాసిల్దార్ రాణి ఆధ్వర్యంలోని రెవిన్యూ సిబ్బంది పరిశీలించారు. ఈ బూత్ స్థాయి కేంద్రాల ద్వారా కొత్తగా ఓటరు నమోదు చేసుకునే వారి అప్లికేషన్స్ మరియు ఓటర్ కార్డులో మార్పులు చేర్పులకు సంబంధించిన అప్లికేషన్స్ ను తీసుకోవడం జరిగిందని గిరిధవర్ రవి తెలిపారు.




## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలం లక్కారం గ్రామంలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను పరామర్శించిన ముత్తారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ. ఇటీవల మరణించిన దొరి రాములు గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే ఇటీవల మరణించిన దాంపెల్లి మల్లమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల కుమారస్వామి, సీనియర్ నాయకులు తాళ్లపల్లి విష్ణు గౌడ్, దొంత్రవేణ రమేష్, ఏడుమేకల రాజయ్య, మాదాసి రాజయ్య, తాళ్లపల్లి చంద్రమౌళి గౌడ్, మాదాసి శ్రీకాంత్, ఎస్సీసెల్ అధ్యక్షుడు కాజీపేట పోచయ్య, గాజవేణ ఓంకార్, మద్దెల సమ్మయ్య, సల్లూరి కిట్టు, మాతంగి రాజు, పంజాల రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## తిరుమల మొక్కులు తీర్చుకున్న విజయ రమణారావు అభిమానులు.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన విజయ రమణారావు అభిమానులు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు అల్లం దేవేందర్, గ్రామ మత్స్య శాఖ సహకార సంఘం అధ్యక్షులు రాన వేన శ్రీనివాస్ లు తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి మొక్కులు తీర్చుకున్నారు. విజయరామరావు గెలుపు కోసం గత నెలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయ రమణారావు పెద్దపెల్లి ఎమ్మెల్యేగా విజయం సాధించాలని తిరుమలేశునికి మొక్కుకున్నారు. ఆదివారం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నట్లు వారు తెలిపారు. విజయ రమణారావుకు వీరాభిమానులు మరియు క్లాస్ మేట్ లు చిన్ననాటి స్నేహితులైన దేవేందర్, శ్రీనివాస్ లు ఇద్దరిదీ ఒకే మాట, ఒకే బాట అన్నట్లు అందరిలో నానుడి. కష్ట నష్టాలనైనా ఇద్దరు కలిసి పంచుకునే స్నేహం వారిది. ఎందులోనైన మేము ఒకటే అన్నట్లు ఇద్దరు కలిసి కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచార సమయంలో కార్యకర్తల సమక్షంలో విజయ రమణారావు విజయం సాధిస్తే వెంకటేశ్వర స్వాముల వారికి తలనీలాలు సమర్పిస్తామని చేసిన వాగ్దానానికి కట్టుబడి మొక్కులు తీర్చుకున్నట్లు తెలిపారు.

## రేకుర్తి కంటి ఆసుపత్రికి 20 వేల రూపాయలను అందజేసిన సాన రామకృష్ణారెడ్డి.

**సూర్య, సెంటినరీ కాలనీ**



కరీంనగర్ జిల్లాలోని రేకుర్తి కంటి ఆసుపత్రికి 20 వేల రూపాయల చెక్కును కమాన్ పూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి అందజేశారు . ఆదివారం పెద్దపల్లి స్వరూప గార్డెన్లో జరిగిన లైన్స్ ఇంటర్నేషనల్ రీజియన్ మీట్ లో లైన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్కు అందజేశారు. రేగుర్తి కంటి ఆసుపత్రిలో ప్రతి నెలలో 10 ఆపరేషన్లకు గాను 20 వేల రూపాయలు ఇచ్చుటకు సాన రామకృష్ణారెడ్డి లైన్స్ క్లబ్ వారికి తెలియజేయడం జరిగింది. దీంతో ప్రతినెల 20వేల రూపాయలు ఇస్తున్నట్లు రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ కోశాధికారి డాక్టర్ విజయకుమార్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ లైన్స్ క్లబ్ సభ్యులు తిమ్మరాజు శరత్ కుమార్ గొల్లపల్లి శంకర్ గౌడ్ జబ్బార్ ఖాన్ చంద్రమౌళి తాటికొండ శంకర్ లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి కేంద్రాలను పరిశీలించిన రెవిన్యూ సిబ్బంది

**సూర్య, ఇల్లందకుంట**



ఈనెల 20, 21 తేదీలలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కేంద్రాలను ఇల్లందకుంట తాసిల్దార్ రాణి ఆధ్వర్యంలోని రెవిన్యూ సిబ్బంది పరిశీలించారు. ఈ బూత్ స్థాయి కేంద్రాల ద్వారా కొత్తగా ఓటరు నమోదు చేసుకునే వారి అప్లికేషన్స్ మరియు ఓటర్ కార్డులో మార్పులు చేర్పులకు సంబంధించిన అప్లికేషన్స్ ను తీసుకోవడం జరిగిందని గిరిధవర్ రవి తెలిపారు.

# అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

## - జిల్లా అధ్యక్షులు వెంకటాద్రి

**సూర్య, హుజురాబాద్**

రాష్ట్రంలోని దేవాలయాల్లో పనిచేస్తున్న అర్చకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని ధూప దీప నైవేద్య అర్చకుల సంఘం జిల్లా అధ్యక్షులు తిరునగరి వెంకటాద్రి అన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి ఆలయంలో మండలంలోని అర్చకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్చకులకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అన్ని రకాల ప్రయోజనాలు కలిగించాలని కోరారు.



అనంతరం హుజురాబాద్ మండల దూప, దీప నైవేద్య అర్చకుల సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు.

**హుజురాబాద్ మండల కార్యవర్గం.....**

హుజురాబాద్ మండల దూప,దీప నైవేద్య అర్చక సంఘం కారవర్గం అధ్యక్షులుగా బస్మోంగీ శంకరయ్య, ప్రధాన కార్యదర్శి గా కారుకంటి రాజేష్, ఉపాధ్యక్షులుగా నందనం, జగదీశ్వర్, సహయ కార్యదర్శిగా కోటగిరి ప్రవీణ్ కుమార్, కోశాధికారి గా తనుగల రామక్రిష్ణ శర్మ, ప్రచార కార్యదర్శిగా నందనం శంకర్ లు ఎంపికయ్యారని ఆయన తెలిపారు.

# పిచ్చి కుక్క దాడిలో పలువురికి గాయాలు

## - ఒకరి పరిస్థితి విషమం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ఉయ్యాల భూదమ్మ, తాటికంటి రాజయ్య పిచ్చికుక్క కరిచింది. కాగా ఉయ్యాల భూదమ్మ పరిస్థితి విషమంగా ఉండడంతో గ్రామస్తులు 108 కు సమాచారం ఇవ్వగా ఆమెను హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అక్కడి డాక్టర్లు మెరుగైన వైద్య కోసం భూదమ్మ ను వరంగల్ కు తరలించారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# దేవాలయాల శుద్ధి కార్యక్రమంలో పాల్గొన్న యుప్ టీవి అధినేత

**సూర్య, వీణవంక**



అయోధ్యలోని శ్రీ రాములవారి ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా దేశంలోని దేవాలయాల పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు శ్రమదానంలో పాల్గొనాలని భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు వీణవంక మండల కేంద్రంలోని వెయ్యి ఏండ్ల చరిత్ర గల వీణవంక శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి హనుమాన్ దేవాలయాల్లో శుద్ధి కార్యక్రమంలో యుప్ టీవీ అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి ఆదివారం పాల్గొని శుద్ధి చేశారు. ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ జడ్పీటీసీ దాసరపు ప్రభాకర్, వీణవంక మాజీ సర్పంచ్ చిన్నాల అయిలయ్య, సముద్రాల బిక్షపతి, బాబాన్న సేటు, దేవాలయ పూజారి దబ్బేట సతీష్ అయ్యగారు, అమృత ప్రభాకర్, బత్తిని నరేష్, సమిడ్ల ప్రకాష్, దాసరపు లోకేష్, వంశీ, అశోక్, చందు, శేఖర్, కుమార స్వామి, శ్రీకాంత్ తాళ్లపల్లి కుమారస్వామి, బుర్ర సాగర్, తోట్ల రాకేష్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య, వీణవంక**

నేడు శ్రీ రామ జన్మభూమి అయోధ్య లో శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ జరుగుతున్న సందర్భంగా వీణవంక మండల కేంద్రంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహించబడునని చైర్మన్ రామిడి శ్రీనివాస్ తెలిపారు. చైర్మన్ మాట్లాడుతూ ఉదయము 6 గంటల నుండి 8.30 వరకు భక్తులందరకు గర్భాలయ ప్రవేశం, స్వామివారి పై పాలు, నీళ్లు, పుష్పములను, మారేడు దళాలు సమర్పించుట, 9 గంటలకు అన్నపూజ జరుగునని, అన్నపూజ దర్శనము 10 గంటల వరకు నిర్వహించబడునని పేర్కొన్నారు. 10.30 గంటలకు ఆకుల పూజ, స్వామివారి ప్రత్యేక అలంకరణ దర్శనము, సాయం కాలం 7 గంటలకు దీపోత్సవము వేద పండితులు బ్రహ్మశ్రీ గూడ జగదీశ్వరశర్మ చే శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా ప్రవచనములు ఉంటాయని తెలిపారు. అలాగే భక్త జనులకు రాత్రి 8.30 లకు తీర్థ ప్రసాద వితరణ, అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగిందని, కావున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసి స్వామివారి కృప కు పాత్రులు కావాలని కోరారు.

# శిక్షణకు వచ్చిన ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీస్ ట్రైనీస్

**సూర్య, చొప్పదండి**



మండలంలోని రుక్మాపూర్ గ్రామానికి మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీస్ లోని ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీస్ హెూదా గల ట్రైనీ అధికారులు వచ్చారు.వీరికి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు చిలుక రవీందర్ ఘన స్వాగతం పలికారు.అధికారుల బృందం లో గోపాల్ సింగ్, సనత్ రెడ్డి, రాంచందర్,శ్వేత ఉపాధ్యాయ్, సాక్షి ముద్లియర్, సఫల్ ఉన్నారు.చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ గ్రామ పంచాయితీ అన్ని సౌకర్యాలకు నెలవైనది. శిక్షణలో భాగంగా ఇక్కడికి రాగా వీరు ఈ నెల 25 వ తేది వరకు ఉంటారు. అయితే మండల ప్రజా పరిషత్ లో జరిగే సర్వ సభ్య సమావేశానికి హాజరు అయి మండల పరిధిలో ఉన్నటువంటి అధికారులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు అందరూ ఆ సభలో ఉంటారని,గ్రామ అభివృద్ధి పైన సుదీర్ఘ చర్చ జరుగే నేపథ్యంలో ట్రైనీ అధికారులకు మంచి అవగాహనకు అవకాశం ఉంటుందని ఎంపీపీ ఆహ్వానించారు.స్వాగతం పలికిన వారిలో ఎంపీడీవో స్వరూప, ఎంపిఓ రాజ్ గోపాల్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఏఈ విజయ సారథి, జాతీయ ఉపాధి హామీ ఏపిఓ రాజు, ఐకేపీ ఏపీఎం నర్మద , డాక్టర్ శైలెందర్, కార్యదర్శి మేహతబ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఉదయనందన్ రెడ్డి

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం లక్ష్మక్కపల్లి గ్రామంలో దాసరపు మధు - శారద ల కూతురు నక్షత్ర నూతన వస్త్రాలంకరణకు యుప్ టీవీ అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మక్కపల్లి గ్రామ సర్పంచ్ దాసరపు లక్ష్మణ్, వీణవంక మాజీ జడ్పీటీసీ దాసరపు ప్రభాకర్, దాసరపు మధు, అమృత ప్రభాకర్, సమిండ్ల చిట్టి పాల్గొన్నారు.

# నెహ్రూ యువ కేంద్ర జిల్లా అడ్వైజరీ కమిటీ సభ్యునిగా శ్రీరామ్ రెడ్డి

**సూర్య, హుజురాబాద్ రూరల్**



నెహ్రూ యువ కేంద్ర కరీంనగర్ జిల్లా అడ్వైజర్ కమిటీ సభ్యునిగా హుజురాబాద్ మండలంలోని బోత్తలపల్లి గ్రామానికి చెందిన సుంకరి శ్రీరామ్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్రీరామ్ రెడ్డి మాట్లాడుతూ నా నియమకానికి తోడ్పాటు అందించిన ఎన్వైకెఎస్ డైరెక్టర్ జనరల్ నితీష్ కుమార్ మిశ్ర, కేంద్ర మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్, బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, హుజురాబాద్ మాజీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, హన్మకొండ బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ల కి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్థిక సాయం చేసిన గ్రామ ప్రజలు

**గొల్లపల్లి సూర్య**



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామానికి చెందిన సిరవేణి చంద్రయ్య అనారోగ్యం తో చనిపోయరు. రాఘవపట్నం- గంగాదేవిపల్లె గ్రామ ప్రజలు వివిధ గ్రామాల ప్రజలు చందాల రూపకంగా 57100 రూపాయలు జమ చేసి వారి యొక్క కుటుంబానికి ఇవ్వడం జరిగింది.ఇలాగే ఇటువంటి కార్యక్రమాలకు ఆపదలో వున్నవారికి రాఘవపట్నం- గంగాదేవిపల్లె ప్రజలు ఓదార్చే మాటల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే నినాదంతో చేయూతను ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరు కుంటు ఆర్థిక సాయం అందిస్తున్నారు. చంద్రయ్య కుటుంబ సభ్యులు ఆర్థిక సాయం అందించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాగం శంకరయ్య తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేటి నుండి సాయిబాబా ఆలయంలో మహా కుంభాభిషేక మహోత్సవం

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలంలోని ఇటిక్యాల సాయిబాబా దేవాలయంలో సోమవారం నుండి గురువారం వరకు సాయప్ప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహాకుంభాభిషేక మహోత్సవం నిర్వహించనున్నట్లు సాయప్ప ట్రస్ట్ అధ్యక్షులు చెన్నమనేని నివేదిత కృష్ణారావు,హిమవంత రావు తెలిపారు.శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య భారతి స్వామి వారి కర కమలములచే అంగరంగ వైభవంగా నిర్వహించబడుతుందని తెలిపారు.

# అర్హులైన వారు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా చూడాలి

## - రాష్ట్ర ఎన్నికల రోల్ అబ్జర్వర్ దేవసేన

**సూర్య రామడుగు / కొడిమ్యాల**



అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేసుకునేలా చూడాలని రాష్ట్ర ఎన్నికల రోల్ అబ్జర్వర్ దేవసేన అధికారులకు సూచించారు.ఆదివారం రామడుగు మండలం వెదిరా గ్రామంలో ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రంను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన వారు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేలా బూత్ లెవెల్ అధికారులు చూడాలని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఫామ్ 6 ద్వారా వారి దరఖాస్తును బిఎల్ఓ లకు అందించాలని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రభువు దేశాయ్,కరీంనగర్ ఆర్డిఓ ఆనంద్ కుమార్, తహసిల్దార్, బిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# క్యాలెండర్ ను ఆవిష్కరించిన సిఐ

**సూర్య- కోరుట్ల**



పట్టణంలోని ఉయ్యాల సుకుమార్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రచురించిన 2024 నూతన క్యాలెండర్ ను జగిత్యాల జిల్లా కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. దేశ ప్రజలు అంబేద్కర్ విధానాలను పాటించాలని కోరారు. క్యాలెండర్లో బుద్ధుడు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిమలు అపూర్వమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు ఉయ్యాల నరసయ్య, బలిజ రాజారెడ్డి ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్, సంఘా నాయకులు పసుల చిన్నయ్య, పసుల కృష్ణ ప్రసాద్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాల సంఘ అధ్యక్షుడు కంబ ఆనంద్, ఉయ్యాల మాదేశ్, సంఘ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్య పరిరక్షణకు క్రీడలు దోహదం

## - వర్ధినేని రవీందర్ రావు

**సూర్య, హుజురాబాద్**

మనుషుల ఆరోగ్య పరిరక్షణకు, శారీరక దృఢత్వానికి క్రీడలు దోహదం చేస్తాయని, వాటి పట్ల ప్రతి ఒక్కరు ఆసక్తి చూపాలని సామాజిక సహాయకర్త వర్ధినేని రవీందర్ రావు అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడలు జరిగాయి. వాకర్స్ సభ్యులకు పరుగు పందెం, జాగింగ్, షాట్ పుట్, తగ్ ఆఫ్ వార్ అంశాల్లో వివిధ వయసు గ్రూపుల వారీగా పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక దృఢత్వం, నాయకత్వ లక్షణాలు, సహకార తత్వం పెరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరిరక్షణ కోసం రోజుకు ఒక గంట పాటు వాకింగ్ చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ కొన్ని రాజిరెడ్డి, సొల్లు సారయ్య, రవీందర్, భాగ్యలక్ష్మి, మతిన్, శిల్పి శ్రీనివాస్, మండల యాదగిరి, వేణు, వేల్పుల రత్నం, మాజీ అధ్యక్షులు రమేష్, తిరుపతి, పలువురు వాకర్ సభ్యులు పాల్గొన్నారు.

# నాగార్జున డైరీ ఆధ్వర్యంలో ఆటల పోటీలు

**సూర్య, హుజురాబాద్**

75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నాగార్జున డైరీ డైరెక్టర్ గణేష్ రావు ఆధ్వర్యంలో ఆదివారం హుజురాబాద్ లో ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి క్రికెట్, టగ్ ఆఫ్ వార్, షటిల్, షాట్ పుట్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగార్జున డైరీ ఎండి. పుల్లూరు ప్రభాకర్ రావు మాట్లాడుతూ ఆటలతో మానసిక, శారీరక దృఢత్వం ఏర్పడుతుందని అన్నారు. క్రీడలతో డైరీలో వివిధ విభాగాల్లో పనిచేసే వారి మధ్య స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. ప్రతి క్రీడలో గెలుపు ఓటములు సహజమని, ఆ రెండిటినీ క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరీ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అర్హులైన వారందరినీ ఓటరు జాబితాలో నమోదు చేయాలి

**-ఎలక్ట్రోరోల్ పరిశీలకురాలు శ్రీదేవసేన -సిరిసిల్లలోని 112,113 పోలింగ్ బూత్ లను తనిఖీ చేసిన ఎలక్ట్రోరోల్ పరిశీలకురాలు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ఫొటో ఓటరు జాబితా పకడ్బందీగా రూపొందించడం కోసం భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త, పునరీక్షణ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, జనవరి 1, 2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులను తప్పనిసరిగా ఓటరు జాబితాలో చేర్చాలని ఎలక్ట్రోరోల్ పరిశీలకురాలు శ్రీదేవసేన ఆదేశించారు. ఫోటో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం – 2024 లో భాగంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణం గీతానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని 112, 113 పోలింగ్ బూత్ లలో బిఎల్ఓ ల ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రత్యేక సంక్షిప్త, పునరీక్షణ కార్యక్రమాన్ని ఆదివారం ఆమె జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తో కలిసి తనిఖీ చేశారు. మీ పోలింగ్ బూత్ పరిధిలో ఎంత మంది ఓటర్లు ఉన్నారు? స్పెషల్ క్యాంపెయిన్ డే లో భాగంగా ఎంతమంది నుండి కొత్త ఓటరు నమోదు, సవరణల దరఖాస్తులు స్వీకరించారు? చనిపోయిన వారి పేర్లను ఓటరు



జాబితా నుండి తొలగించారా? అనే వివరాలను ఆమె సంబంధిత బూత్ స్థాయి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటరు నమోదు, సవరణలు, తొలగింపుల కొరకు దరఖాస్తు చేసుకునేందుకు అవసరమైన 6, 7, 8 దరఖాస్తు ఫారములు బూత్ స్థాయి అధికారుల వద్ద అందుబాటులో ఉన్నాయా అనే వివరాలను ఆమె ఆరా తీశారు. ఆరోగ్యకరమైన ఓటరు జాబితా రూపొందించేందుకు భారత ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని, ఎలాంటి తప్పులు లేకుండా ఓటరు జాబితా తయారు చేసేందుకు క్షేత్ర స్థాయిలో బూత్ స్థాయి అధికారులు కృషి చేయాలని అన్నారు. కొత్తగా ఓటరు నమోదు కోసం దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన యువతీ, యువకులతో ఆమె మాట్లాడారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో విలువైన ఆయుధమని, ఓటు విలువను తెలుసుకుని, ఎన్నికల్లో తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు. మీ స్నేహితుల్లో ఎవరైనా ఓటరు నమోదుకు అర్హులైన వారు ఉంటే వెంటనే వారితో దరఖాస్తు చేయించాలని అన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త, పునరీక్షణ కార్యక్రమం జిల్లాలోని 547 పోలింగ్ బూత్ లలో నిర్వహించడం నిర్వహించడం జరుగుతుందని, ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటరు జాబితాలో నమోదు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించామని, ఎలాంటి తప్పులు లేకుండా ఓటరు జాబితా సిద్ధం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఎలక్ట్రోరోల్ పరిశీలకురాలు శ్రీదేవసేన కు వివరించారు. తనిఖీలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పూజారి గౌతమి, ఆర్డీఓ ఆనంద్ కుమార్, తహశీల్దార్ షరీఫ్ మోహినుద్దీన్, ఉప తహశీల్దార్ విజయ్ భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యేను కలిసిన తడగొండ రెడ్డి సంఘం సభ్యులు..

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం తడగొండ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ని కలిసి రెడ్డి సంఘ భవనము మిగులు పనుల కొరకై నిధులు కావాలని కోరారు .సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఫిబ్రవరి మొదటి వారంలో నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.నిధుల మంజూరుకై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కి తడగొండ గ్రామ రెడ్డి సంఘం సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, ఎంపీటీసీ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, గ్రామారెడ్డి సంఘం సభ్యులు గుడిశేఖర్ రెడ్డి,ఆముదాల లక్ష్మారెడ్డి,గోగురి చంద్రారెడ్డి,గుడి రవీందర్ రెడ్డి,గుడి శ్రీనివాస్ రెడ్డి,మిర్యాల శ్రీనివాస్ రెడ్డి,వంచ వీరారెడ్డి, శీలం రామచంద్రం,నరసింహారెడ్డి, గోగురి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వెల్ది హరిప్రసాద్ను అభినందించిన కేటీఆర్

**- శాలువాతో సత్కరించిన టిఆర్ఎస్ నాయకులు బొల్లి రామ్మోహన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



అయోధ్య రామాలయంలో ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరిం చుకొని సీతమ్మ వారికి బంగారు పట్టు చీరలు వేసిన సిరిసిల్ల నేత కళాకారుడు వెల్ది హరిప్ర సాద్ ను ప్రశంసలతో ముంచేత్తుతున్నారు. సిరిసిల్ల ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేస్తున్న నేత కళాకారుని పలువురు నాయకులు అభినందిస్తున్నారు. తాజాగా వందల సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న అయోధ్య రామయ్య ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సీతమ్మవారికి సిరిసిల్ల నేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ నేసిన బంగారు పట్టు చీర అందరి మన్ననలను అందుకుంటుంది. ఈ కోవలోని సిరిసిల్ల పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు బొల్లి రామ్మోహన్ నేతన్న వెల్ది హరిప్రసాద్ ను సత్కరించారు. సిరిసిల్ల పద్మశాలి నేత కార్మికుల ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటుతున్న హరిప్రసాద్ ఎందరికో ఆదర్శప్రాయుడన్నారు.వెల్ది హరిప్రసాద్ ను అభినందించాల్సిన బాధ్యత ప్రతి పద్మశాలి నాయకులపై ఉందన్నారు.

**-ఫోన్లో అభినందించిన మాజీ మంత్రి కేటీఆర్**

నేత పనితనంలో అద్భుతాలు సృష్టిస్తున్న సిరిసిల్ల నేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ను మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు అభినందించారు.అయోధ్య సీతమ్మవారికి హరిప్రసాద్ నేసిన బంగారు పట్టుచీర అద్భుతమని కొనియాడారు. త్వరలోనే సిరిసిల్ల వచ్చి హరిప్రసాద్ ను ప్రత్యేకంగా కలవనున్నట్టు ఆయన పేర్కొన్నారు.

## టీం 39 ఆధ్వర్యంలో 31వ వార్డులో బోరు మోటర్ ప్రారంభం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



స్థానికుల నీటి అవసరాలను తీర్చేందుకు బోరు మోటర్ ప్రారంభించడం బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు సిరిసిల్ల టీం 39 అధ్యక్షులు పాసికంటి లవన్ కుమార్. ఆదివారం సిరిసిల్ల పట్టణం 31వ వార్డులో టీం 39 అధ్యక్షుడు పాసికంటి లవన్ కుమార్ సొంత ఖర్చులతో సమకూర్చిన బోరు మోటర్ ను పూజా కార్యక్రమాల అనంతరం స్థానికులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లవన్ కుమార్ మాట్లాడుతూ 31వ వార్డులోని వినాయక మందిరం వీధిలో స్థానికులు ఎదుర్కొంటున్న నీటి సమస్యలను గుర్తించి తాను బోరు వేయించడంతో పాటు మోటార్ ను బిగించి నీటి అవసరాలను తీరుస్తానని ఇచ్చిన హామీ మేరకు ఈరోజు బోరు మోటర్ ప్రారంభించారు. తమ నీటి అవసరాలను తీర్చడంతో పాటు ఆలయ నిర్మాణం చేపడుతున్న సందర్భంగా నీటి అవసరాలకు బోరు మోటర్ ప్రారంభించడం సంతోషకరమని 31వ వార్డు ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొండ ప్రతాప్ బింగి ఇజ్జగిరి, తడక సత్యం, పోలు కిరణ్, తడుక జగన్, తడక రమేష్ అధిక సంఖ్యలో స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**సూర్య వేములవాడ**



ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని ఎల్డిఎం మల్లికార్జున్ రావు అన్నారు. వికసిత భారత్ సంకల్ప యాత్ర ఆదివారం వేములవాడ పట్టణం తెలంగాణ చౌక్ లో జిల్లా అధికారులు కార్యక్రమం నిర్వహించారు.వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలు లబ్ధి ధరులు ఆ పథకాలను ఏ విధంగా ఉపయోగించుకోవాలి ఎలా లబ్ధిపొందాలని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల ర్లు రేగుల సంతోష్ బాబు, అన్నారం ఉమా శ్రీనివాస్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి

**సూర్య వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రేమలత కుటుంబ సమేతంగా ఆదివారం శ్రీరాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. గర్భాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అర్చక స్వాములు వారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## శ్రీ రాముడి విజయ యాత్ర

**సూర్య వేములవాడ**



ఎంతో కాలంగా శ్రీ రామ భక్తులు ఎదురుచూస్తున్న అయోధ్య శ్రీ రామ జన్మభూమి శ్రీ బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణంలో శ్రీ రామ జన్మభూమి తీర్థాక్షత్ర ట్రస్ట్ వేములవాడ మరియు హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో పట్టణంలో అంగరంగ వైభవంగా శ్రీరాముని విజయ శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య వక్త ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రచారక్ సందీప్ మాట్లాడుతూ రాముడి జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని 500 ఏండ్ల నిరీక్షణకు తెరపడుతున్న నేపథ్యంలో సోమవారం రోజున ప్రతి ఒక్క హిందువు తన ఇంట్లో రామజ్యోతి వెలిగించి ఆ స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఎందరో ఆత్మబలిదానాలను గావించి తెచ్చుకున్న ఈ విజయంలో వారిని కూడా స్మరిస్తూ రేపటి కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి, బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, పలువురు వార్డ్ కౌన్సిలర్లు ప్రజాప్రతితులు శ్రీ రామ జన్మభూమి తీర్థయాత్ర ట్రస్ట్ సభ్యులు హిందూ ఉత్సవ సమితి , విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ ఉపాధ్యక్షునిగా అడ్డగట్ల శంకర్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ శాఖ ఉపాధ్యక్షులుగా అడ్డగట్ల శంకర్ నియమితులయ్యారు. పార్టీ పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ శనివారం పట్టణ ఉపాధ్యక్షునిగా అడ్డగట్ల శంకర్ నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా తనను కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షునిగా నియమించినందుకు వేములవాడ శాసనసభ్యులు, పార్టీ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ గౌడ్, గడ్డం నరసయ్య, పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ లకు అడ్డగట్ల శంకర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అడ్డగట్ల శంకర్ మాట్లాడుతూ సిరిసిల్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం శాయశక్తుల కృషి చేస్తానని ఆయన వెల్లడించారు. తనను ఉపాధ్యక్షునిగా నియమించేందుకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వైద్య శివప్రసాద్,మ్యాన ప్రసాద్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రాపల్లి లక్ష్మీనారాయణ, గోలి వెంకటరమణ, ఆకునూరి బాలరాజు, వేల్ముల తిరుపతిరెడ్డి, దుబాల వెంకటేశం, జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనితకు ఈ సందర్భంగా అడ్డ గట్ల శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## తిరుమల ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో బంపర్ డ్రా

**సూర్య సిరిసిల్ల టౌన్**

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల తిరుమల ఎలక్ట్రానిక్స్ వారు మెగా బంపర్ డ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు.సిరిసిల్ల తిరుమల ఎలక్ట్రానిక్స్ వారి ఆధ్వర్యంలో 5000 రూపాయల పైబడి ఎలక్ట్రానిక్స్ ఐటమ్స్ కొన్న కస్టమర్ కు లక్కీ డ్రా కుపన్ అందించగా సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం రోజున సిరిసిల్ల పద్మనాయక కల్యాణ మండపంలో డ్రా కార్యక్రమం నిర్వహించారు.ఇట్టి డ్రా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి హాజరై విజేతలకు బహుమతులను అందించారు.బంపర్ బహుమతిగా రాయల్ ఎన్ఫీల్డ్ సిరిసిల్లకు చెందిన ఈ.లావణ్య గెల్పొంద గా,ప్రథమ బహుమతి డబుల్ డోర్ ఫ్రిడ్జ్ కే.దేవేంద ర్,ద్వితీయ బహుమతి ఎం హరీష్,మూడో బహు మతిగా ఎల్ఈడి టీవీ జీ.రవి,ఏ.శ్రీనివాస్,నాలుగో బహుమతి 15 మందికి మిక్సర్ గ్రైండర్లు,ఐదో బహుమతి పది మందికి కన్సోలేషన్ ప్రైజ్ గా స్మార్ట్ వాచ్ లను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమాని కి తిరుమల ఎలక్ట్రానిక్స్ ప్రొప్రైటర్ పోకల సుధాకర్,పోకల లావణ్య సుమన్, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులకు పెద్దపీట

**- నేడు కమాన్ పూర్ లో సదరం క్యాంప్**

**సూర్య సెంటినరీ కాలనీ**

కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగులకు పెద్దపీట వేస్తోందని కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు అన్నారు. ఆదివారం కమాన్ పూర్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యాంగుల బాధలను అర్థం చేసుకొని మండల కేంద్రాల్లో సదరన్ క్యాంపులు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వాలు జిల్లా కేంద్రాలు జిల్లాలోనే క్యాంపు ఏర్పాటు చేసేవారని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు సూచన మేరకు కమాన్పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ఉదయం 10 గంటలకు సదరన్ క్యాంపు ప్రారంభమవుతుందని దీన్ని ప్రతి ఒక్కరూ వికలాంగులు సద్వినియోగం చేసుకోఎ ాలని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా వికలాంగులు ఎవరైతే ఉన్నారో సదర సర్టిఫికెట్ బుకింగ్ లో వారికి అవకాశం లభించకపోవడంతో నిజమైన లబ్ధిదారులు ఎవరైతే ఉన్నారో వారికి సదరం సర్టిఫికెట్ రావడం లేదని గుర్తించడం జరిగిందని అన్నారు. అన్ని మండల కేంద్రాల్లో మీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు ఎంపీడీవోలు డిఆర్డిఏకు సంబంధించిన అధికా రులు అందుబాటులో ఉండి వారికి సంబంధం చినటువంటి సర్టిఫికెట్లను పూర్తి చేసి వారి ఆధ్వర్యంలో ఫ్లాట్ బుకింగ్ చేయడానికి నిజమైన లబ్ధిదారులకు అందజేయడానికి మార్పులు



చేర్పులు చేయనున్నారు. వీటి అవకాశాన్ని కమాన్ పూర్ మండలంలోని దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శంకర్ చిగురు మొండయ్య జూలపల్లి కాంగ్రెస్ అధ్యక్షుడు భూస తిరుపతి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బొజ్జ సతీష్ అభ్యంగుల కొమురయ్య యాదవ్ నిరంజన్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమస్యలపై జిల్లా పోలీస్ కళాబృందం ప్రదర్శన

**సూర్య జగిత్యాల ప్రతినిధి:12**

జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు సారంగాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గణేష్ పల్లి గ్రామంలో పోలీస్ కళా బృందం మూఢ నమ్మకాలు, ఆత్మహత్యల నివారణ, రోడ్డు ప్రమా దాలు మరియు ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ ల మోసాలు, సైబర్ మోసాలు,నివారణ పై అవగాహణ, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఎస్సై తిరుపతి మాట్లాడుతూ నేను సైతం అనే కార్యక్రమం ద్వారా పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందనీ దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించాలని గ్రామస్థులను కోరారు.తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు. యువత చెడు వ్యసనా లకు అలవాటు పడకూడదని, ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహకారం ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపే టప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరిం చారు. గ్రామాల్లో అనుమానాస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. గ్రామంలో చిన్న చిన్న తగాదాలకు పోయి జీవితం నాశనము చేసుకొవద్దని,



నేరరహిత గ్రామలుగా చేయడానికి ప్రజలు కృషి చేయాలనీ సూచించారు. మంత్రాలు తంత్రాలు ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు. లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, పోలీసు సిబ్బంది, పోలీస్ కళా బృందం సభ్యులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమ బియ్యం దందాపై ఉక్కు పాదం

**- 255 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత - ఒకరి అరెస్టు, ముగ్గురు పరారీ - హుజురాబాద్ ఏసిపి జీవన్ రెడ్డి**

**సూర్య హుజురాబాద్**

హుజురాబాద్ డివిజన్ పరిధిలో జరిగే అక్రమ బియ్యం దందాపై పోలీసులు ఉక్కు పాదం మోపనున్నారని ఎవరైనా ప్రభుత్వం ఇచ్చే ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఇచ్చే బియ్యాన్ని కొనుగోలు చేసిన తరలించిన కేసులు పెడతామని హుజురా బాద్ ఏసిపి లక్కిరెడ్డి జీవన్ రెడ్డి అన్నారు ఆదివారం రాత్రి హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హుజురాబాద్ పట్టణ శివారులోని మహాలక్ష్మి రైస్ మిల్ లో పిడిఎస్ బియ్యాన్ని ప్రజల వద్ద నుండి కొనుగోలు చేసి తిరిగి ప్రభుత్వానికి అమ్ముతున్న అక్రమ వ్యాపారుల ముఠా సమాచారం రావడంతో శనివారం రాత్రి హుజురాబాద్ సిఐలు బొల్లం రమేష్ సంతోష్ కుమార్ ఎస్సై రాజు లు మహాలక్ష్మి



రైస్ మిల్లును తనిఖీ చేయడంతో అక్కడ పిడిఎస్ బియ్యం నిలువలు భారీగా లభించాయి పోలీసులు వాటిని పరిశీలించగా 255 క్వింటాళ్ల బియ్యం 961 బ్యాగులలో లభించాయి కాగా ఈ అక్రమ దందా చేస్తున్న ముఠా సభ్యుల్లో ముఖ్యు డైన శీలం శ్రీనివాసు ను ఆదివారం అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు ముఠా సభ్యులైన పిల్లి శ్రీధర్ బోర్లపల్లి సురేష్ వీణవంక రమేష్ మెట్పల్లిలు పరారీలో ఉన్నారని ఆయన తెలిపారు. కాగా అరెస్ట్ అయిన శ్రీనివాస్ పై గతంలోనే ఐదు కేసులు ఉన్నట్లు ఆయన తెలిపారు. స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని సివిల్ సప్లై శాఖకు అప్పగించనున్నట్లు ఆయన తెలిపారు వీరిపై 420 49 ఐపిసి 34 7%ఋ% 120 బి సెక్షన్లపై కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు డివిజన్లో ఎవరైనా పిడిఎస్ బియ్యాన్ని ఎవరైనా అమ్మిన కొనుగోలు చేసిన వాహనాల్లో తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు ఇంతే కాకుండా పిడిఎస్ బియ్యాన్ని తరలించే వాహనాన్ని సీజ్ చేయడం కూడా జరుగుతుందని ఆయన తెలిపారు పిడిఎస్ బియ్యం కొనుగోలు చేసి వ్యాపారం చేసే వ్యక్తులపై పిడి ఆక్ట్ పెట్టడం జరుగుతుందని అన్నారు ఈ సమావేశంలో హుజురాబాద్ టౌన్ సిఐ బొల్లం రమేష్ పాల్గొన్నారు.

## మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఏడి ని కలిసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అడిషనల్ డైరెక్టర్ జాన్ శాంసన్ ను రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కలిసి రామగుండం నగర అభివృద్ధిపై చర్చించారు. ఇక్కడి నగరపాలక సంస్థ పరిధిలో అమృత్-2.%ా% స్కీమ్ లో భాగంగా రూ.250 కోట్ల తో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై అడిషనల్ డైరెక్టర్ తో రాజ్ ఠాకూర్ సుదీర్ఘంగా



చర్చించారు. అనంతరం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి రూ.50 కోట్ల నిధులు వెంటనే మంజూరు చేయాలని కోరుతూ ఆయన వినతి పత్రం అందజేశారు.

## పాత్రికేయునికి ఆర్థిక సాయం అందించిన మాజీ మంత్రి ఈటల

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రానికి చెందిన జర్నలిస్టు పత్తి కొండాల్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతుండగా



తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న మాజీ మంత్రి ఈటల రాజేందర్ తన అనుచరులతో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్ల కోమల్ రెడ్డి, పోతరవేణి శ్రీనివాస్, తోడేటి శ్రీనివాస్ గౌడ్, శివరాత్రి సాంబ, మొటిక కుమార్, అమ్ముల రాజు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988-89 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం రోజు అంతా ఒక దగ్గర చేరి,ఆనాటి జ్ఞాపకాలను,తీపి గుర్తులను, పాఠశాలలో వాళ్ళు చేసిన అల్లరి పనులను గుర్తు చేసుకున్నారు.ప్రస్తుతం ఎక్కడెక్కడో స్థిరపడ్డ మిత్రులందరు ఒకే దగ్గర కలుసుకొని,ఉదయం నుండి సాయంత్రం వరకు ఒకరినొకరు ప్రేమగా పలకరించుకున్నారు.ఈ కార్యక్రమంలో చిలుకమర్రి మదన్ మోహన్, శ్రీగద్దే గంగాధర్, కన్నేవెని రాజెంధర్ రెడ్డి,పారిపెల్లి మహేష్, శ్రీధర్, మనోహర్, గణేష్, ఎక్సైజ్ ఎస్సై శిరిష, పవన్, ఐలయ్య, లలిత, సురేందర్, భూమయ్య, రాము, రమేష్, ప్రకాష్ గౌడ్, పద్మ, లక్ష్మి, రాజేశం, రాంప్రసాద్, బాలారాజు, రాజేంద్ర ప్రసాద్, జుబీన, నయీం, ఉమ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఇన్చార్జి డైరెక్టర్( పా) శ్రీనివాస్ నియామకం

**సూర్య సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థలో పని చేస్తున్నటువంటి డైరెక్టర్( ఆపరేషన్) ఎన్.వి.కే.శ్రీనివాస్ ను ఇంచార్జీ డైరెక్టర్(పా) గా నియమిస్తూ సిఅండ్ఎండి ఎన్. బలరాం నాయక్ ఉత్తర్వులు జారీ చేశారు. డైరెక్టర్ శ్రీనివాస్ కి డైరెక్టర్(పా) బాధ్యతలు అప్పగించడం పట్ల పలువురు అధికారులు వర్షం వ్యక్తం చేశారు.

## లైన్స్ ఇంటర్నేషనల్ రీజియన్ మీట్ లో పాల్గొన్న సెంటినరి కాలనీ టీం సభ్యులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి లోని స్వరూప గార్డెన్ లో రీజియన్ చైర్ పర్సన్ లయన్ డా.వోట్ల అశోక్ కుమార్.అధ్వర్యంలో జరిగిన లైన్స్ ఇంటర్నేషనల్ రీజియన్ మీట్ 2023-24 లో లైన్స్ క్లబ్ సెంటినరి కాలనీ టీం సభ్యులు పాల్గొన్నారు. లైన్స్ క్లబ్ ఎల్లపుడూ పేదల సంక్షేమం కోసం పనిచేస్తుందని , కరీంనగర్ లో ఏర్పాటు చేసిన నామ మాత్రం ఫీ తో డయాగ్నొస్టిక్ కేంద్రం లో అనేక వైద్య పరీక్షలు , రెకుర్తి కంటి హాస్పిటల్ నుండి ఉచిత ఆపరేషన్ లు , ఇలా అనేక కార్యక్రమాలు చేయడం జరుగుందనీ తెలిపారు. రాబోయే రోజుల్లో లైన్స్ క్లబ్ సేవలు విస్తరిస్తామని లైన్స్ క్లబ్ , సెంటినరీ కాలనీ ప్రెసిడెంట్ మోలమురి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ ,లయన్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణ రెడ్డి, డా.శరణ్య మారుతి, మోలమురి రాధ, కళాధర్ రెడ్డి, దొంతుల సురేష్, ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కుటుంబానికి యుప్ టీవీ అధినేత పరామర్శ

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రానికి చెందిన పాత్రికేయుడు పత్తి కొండాల్ రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న సమాచారాన్ని తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న యుప్ టివి అధినేత పాడి ఉదయ్ నందన్ రెడ్డి ఆదివారం బాధితున్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి, అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీణవంక మాజీ జడ్పీటీసీ దాసరపు ప్రభాకర్, వీణవంక మాజీ సర్పంచ్ చిన్నాల అయిలయ్య, సముద్రాల బిక్షపతి, బాబాన్న సేటు, దేవాలయ పూజారి దబ్బేట సతీష్ అయ్యగారు, అమృత ప్రభాకర్, బత్తిని నరేష్, సమిడ్ల ప్రకాష్, దాసరపు లోకేష్, వంశీ, అశోక్, చందు, శేఖర్, కుమారస్వామి, శ్రీకాంత్, తాళ్లపల్లి కుమారస్వామి, బుర్ర సాగర్, తోట్ల రాకేష్, ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**సూర్య సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్ లో శ్రీజ ఇన్రా సెక్యూరిటీ సర్వీసెస్ లో పని చేసినటువంటి బూడిద రవీందర్ ఈ నెల 12 వ తేదీన హఠాత్తుగా గుండెపోటు రావడంతో మరణించడం జరిగింది. మృతి చెందిన రవీందర్ కు భార్య, ఇద్దరూ ఆడపిల్లలు ఉన్నారు. వారికి ఆర్థిక భరోసాగా మేము ఉన్నామంటూ ముందుకు వచ్చిన ఆర్జీ-3 డివిజన్ లోని ఎస్అండ్ పీసీ గార్డ్స్ మరియు ఇన్స్పెక్టర్, ఆల్ జమీందార్స్ మరియు ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్, ఆల్ సూపర్వైజర్స్ కలిసికట్టుగా తమ వంతు సహాయంగా ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా ను కల్పిస్తూ ఒక్కొక్కరుగా తమ వంతు సహాయం చేస్తూ జమ చేసినటువంటి డబ్బులను ఆర్జీ- 3 ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఇనుగాల లక్ష్మీనారాయణ చేతులమీదుగా ఒక లక్ష 18300 రూపాయలను బూడిద రవీందర్ కుటుంబ సభ్యుల అంగీకారంతో పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్గా చేయించారు.